ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 30, అక్టోబర్ 2024 | 16 పేజీలు





## డిసెంబర్‌లోగా 13వేల కోట్ల రుణమాఫీ

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

16వ పేజీలో...

# పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే



- సర్వే ఏర్పాట్లను కలెక్టర్లు పూర్తి చేయాలి
- ప్రణాళిక మేరకు ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి
- వీసీలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, తుమ్మల, జూపల్లి, పొన్నం

## సర్వే షెడ్యూల్‌పై విస్తృతంగా ప్రచారం చేయాలి

**మధిర అక్టోబర్ 29 , ప్రభాతవార్త :**
నవంబర్ 6 నుండి రాష్ట్రంలో చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మధిర తహశీల్దార్ కార్యాలయం నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్‌లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను డిప్యూటీ సీఎం వివరించారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుంటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సి, ఎస్టీ, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేం దుకు ఈ సర్వే ఉపయోగిస్తామని అన్నారు. ప్రజా ప్రభు త్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికా రులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు

వివరాలు 2 లో..

## ఇందిరా డైరీ.. విజయం సాధించాలి

### ఇందిరా డైరీ లోగో ఆవిష్కరణ

- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రూ.26 కోట్లతో రహదారి పనులకు భూమి పూజలు చేసిన భట్టి విక్రమార్క



2వ పేజీలో...

# సుందరీకరణ పేరుతో.. నిలువు దోపిడీ

**సత్తుపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తామర చెరువు సుందరీకరణ పేరుతో కోట్లాది రూపాయాల నిధులు స్వాహా జరిగినట్లు ప్రజల నుండి  పలు ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వ కాలంలో ఫ్రీడమ్ పార్కు అభివృద్ధి పేరుతో దాదాపు రూ. 3 కోట్ల రూపాయాలు ఆనాడు విడుదల చేయగా, గుత్తేదారు నాసిరకం పనులు చేసి కోట్లాది రూపాయల నిధులు స్వాహా చేశారని, ఈ సుందరీకరణ పేరుతో గుత్తేదారు నిర్మించిన ఈ పనులు

- డబ్బు పోయే శనిపట్టే
- తామర చెరువు అభివృద్ధి పేరుతో నిధులు స్వాహా




14వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో మావోలకు ఎదురుదెబ్బ

సుక్మా జిల్లాలో 19 మంది నక్సలైట్లు అరెస్టు



16 లో..

- ముగ్గురి తలలపై రూ.3లక్షల రివార్డు
- వివరాలు వెల్లడించిన సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్‌చౌహాన్

# సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పాటిం చాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావా లని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యు మరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామ, మండల, జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని అన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్‌లను అప్‌డేట్ చేయాలని, ఎన్యుమరేటర్‌కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్‌లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్‌వైజర్ ఉండాలని, సూపర్‌వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, సర్వేలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్, సూపర్‌వైజర్లకు అవసరమైన శిక్షణ అందించాని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు, మార్గదర్శకాలు, ముద్రణ, స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.

ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలను జాగ్రత్తగా భద్రపరచాలని ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారీ సర్వే పురోగతిని జిల్లా వారీగా ఏ రోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు. కరీంనగర్ నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందన్నారు. సర్వే నిర్వహణపై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్‌లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పనిచేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ అయ్యే విధంగా మన పని తీరు ఉండాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసి వివరాలు ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇల్లు మిస్ కాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టిక్కర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రణాళిక మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి.**

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియెట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ పునర్వైభవానికి సభ్యత్వం నమోదు నాంది కావాలి

**- తెదేపా జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి**

**మధిర అక్టోబర్ 29 , ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకునేందుకు ప్రస్తుతం చేపడుతున్న సభ్యత్వ నమోదు నాందిగా నిలవాలని ఆ పార్టీ ఖమ్మం జిల్లా పార్లమెంటరీ కమిటీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్‌బాబుతో పాటుముఖ్య నాయకుల సమక్షంలో సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రామనాథం మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంను మండల పట్టణ, గ్రామ పరిధిలో వేగవంతం చేయటానికి త్వరలో అవసరమైన కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కృషి చెయ్యాలని కోరారు. అలాగే తనను జిల్లా కన్వీనర్ గా నియమించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపి పార్టీ బలోపేతం కోసం అందరం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం వుందన్నారు. తెలంగాణలో పార్టీ పునర్వైభావానికి సభ్యత్వ నమోదు నాంది కావాలన్నారు. టి-టిడిపి నాయకుడు చేకూరి శేఖర్‌బాబు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో (2025) తెలంగాణలో రాజకీయ సమీకరణలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకుడు వంగాల రామకోటి, మండల పార్టీ నాయకుడు మార్నీడి పుల్లారావు, పట్టణ నాయకుడు చెరుకూరి కృష్ణారావు, తెలుగుయువత నాయకుడు యలమంచిలి శివ, మండల నాయకులు దేవభక్తుని వెంకట్, మాదల నర్సింహారావు, పట్టణ నాయకులు మైనీడి, జగన్, చెన్నం స్వామి, గద్దం రమేష్, పత్తిపాటి కృష్ణారావు, నాగులవంచ శ్రీనివాసరావు, మేడ వెంకటేశ్వరరావు, అంగడాల గోపి, చావా రాము, వాసిరెడ్డి ఈశ్వర్రావు, చావా అప్పారావు, తిరుపతి , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా డెయిరీ విజయం సాధించాలి

**మధిర అక్టోబర్ 29 , ప్రభాతవార్త :**

మహిళా సాధికారత లక్ష్యంగా ప్రారంభించిన ఇందిరమ్మ డైరీ దేశం మధిర వైపు చూసేలా విజయం సాధించే దిశగా కృషి చేయాలని స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా ఆయన సిరిపురం నుండి నెమలి వరకు రూ.26 కోట్ల అంచనాతో నిర్మించనున్న రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం సిరిపురం జూనియర్ కళాశాలలో పరిశీలన చేశారు. అక్కడినుంచి మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన ఇందిరా డైరీలోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు, డైరీ సొసైటీ సభ్యులతో కలిసి లోగోను ఆవిష్కరించారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గంలో గ్రామీణ కుటుంబాలలో ఆర్థిక స్వావలంబనను తీసుకురావాలన్న లక్ష్యంతో 2011 లో ఇందిరా డైరీని ఏర్పాటు చేసేందుకు సంకల్పించినట్లు తెలిపారు. ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేశామన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాట పరిస్థితులు ఆ తర్వాత రాష్ట్రంలో ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ సంకల్పాన్ని నెరవేర్చే దిశలో చర్యలు తీసుకోలేదని ఆయన వెల్లడించారు. ఆనాడు సభ్యులుగా ఉన్న 4174 మంది ఇచ్చిన సభ్యత్వములు నేటికీ అలాగే ఉన్నాయని దశాబ్దం తర్వాత తిరిగి తను అనుకున్న లక్ష్యం మేరకు ఇందిరా డైరీని ప్రారంభించే చర్యలను వేగవంతం చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామాల్లో వ్యవసాయ ఆదాయంతో పాటు ప్రతి కుటుంబానికి మరో ఆదాయ మార్గం కోసం ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కుటుంబంలో తండ్రి వ్యవసాయం ద్వారా ఆదాయం సమకూరిస్తే తల్లి పాడి పశువుల ద్వారా కొంత ఆదాయం సంపాదించి కుటుంబం మెరుగైన జీవనం సాగించేందుకు సహాయపడుతుందన్నారు. ఇందిమ్మ మహిళా డైరీ పైనే నిర్వహించామని అన్నారు. 20 వేల మహిళలు ఇందిరా మహిళా డైరీలో సభ్యులుగా ఉన్నారని వీరికి తలా రెండు పాడి పశువులు అందిస్తామని, దీని ద్వారా రోజు దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించేఅవకాశం ఉందని అన్నారు. ఇందిరా మహిళా డైరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రొడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోవాలనే కలతో ఈ కార్యక్రమ చేపట్టామని అన్నారు. పాలు మాత్రమే కాకుండా మజ్జిగ, నెయ్యి, వెన్న, స్వీట్స్ అమ్ముకాలు కూడా కలిపితే సంవత్సరానిక ఇందిరా మహిళా డైరీ టర్నోవర్ 500 కోట్లు దాటుతుందని అన్నారు. ప్రతి నిమిషం ప్రజల కోసమే ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. ప్రతిరోజు 18 గంటల పాటు పనిచేస్తున్నాం, ఎన్ని ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమిస్తున్నామని, గతంలో చేసిన అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని, ఈ భారం అధికంగా ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. దసరా నాడు బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్‌ను ప్రారంభించామని, దీపావళి సందర్భంగా ఇందిరా మహిళా డైరీ లోగో ఆవిష్కరణ చేశామని అన్నారు. దేశంలో మరే డైరీ సాధించని లక్ష్యాలను ఇందిరా మహిళా డైరీ విజయాలు సాధించాలని, అమూల్ డైరీ, విజయ డైరి, హెరిటేజ్ డైరీలను మించి మనం వ్యాపారం చేయాలని, ఆ రోజు కూడా వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా డైరీలో పాల ఉత్పత్తి నుంచి విక్రయం వరకు మహిళలే ఉండేలా కార్యచరణ తయారు చేశామనిఅన్నారు.

గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని 5 మండలాల్లోని నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువులకు అవసరమైన దాణా, పచ్చిగడ్డి ఇంటి దగ్గరికి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణుమనోహర్, ఇందిరా మహిళా డైరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన భట్టి

**మధిర అక్టోబర్ 29 , ప్రభాతవార్త :**



మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం తనిఖీ చేశారు. మండలంలో పర్యటించే కార్యక్రమంలో భాగంగా సిరిపురం గ్రామంకు చేరుకున్న ఆయనను స్థానిక నాయకులు జూనియర్ కళాశాలను సందర్శించాలని కోరడంతో కళాశాలకు వెళ్లిన ఆయన కళాశాలలో తరగతి గదులు ఇతర మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులతో పాటు విశ్రాంత ప్రిన్సిపల్ కర్నాటి రామ్మోహనరావు ద్వారా కళాశాల పరిస్థితిపై వివరణ అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. సందర్భంగా ఆయన దృష్టికి కళాశాల భవన శిథిలావస్థ పరిస్థితులను అధ్యాపకులు విద్యార్థులు వెల్లడించారు. కళాశాల పునర్నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు భట్టి విక్రమార్కను కోరారు. దీనిపై స్పందించిన ఆయన ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు ఫోన్ చేసి సిరిపురం కళాశాల పరిస్థితులు మౌలిక వసతులు, విద్యార్థుల అవసరాలు తదితర అంశాలపై స్పష్టమైన నివేదికను తయారుచేసి తనకు అందజేయాలని ఆదేశించారు. గ్రామస్తుల విన్నపాన్ని అధ్యాపకులు విద్యార్థుల విన్నపాన్ని పరిగణలోకి తీసుకున్న ఆయన కళాశాల పరిస్థితిపై నివేదిక అందిన తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్న ఓపెన్ హౌస్

## అడిషనల్ డీసీపీ అడ్మిన్

క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఓపెన్ హౌస్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందని అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్‌కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవములలో భాగంగా (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు సిటీ ఆర్మ్‌డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ అడ్మిన్ ప్రారంభించారు. అడిషనల్ డీసీపీ స్వయంగా పోలీసులు వినియోగించే ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించారు. ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, శ్రమించే తీరు, పనివిధానం, తదితరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘికశక్తులు, సంఘ విద్రోహశక్తులు గుమిగూడి అల్లర్లకు పాల్పడే సందర్భాల్లో నివారించేందుకు ఉపయోగించే వివిధ అత్యాధునిక ఆయుధాలు వాటి పనితీరు. టియర్ గ్యాస్ షెల్,





వైర్‌లెస్‌సెట్, బాడీవోర్న్ కెమెరాలు, బాంబు డిస్పోజబుల్, సిబ్బంది వినియోగించే పరికరాలు, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్, సమాచారం కోసం ఉపయోగించే వ్యాన్యాక్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యల సందర్భంలో పోలీసు జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్, ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి.పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, 303 తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9 ఎంఎం పిస్టల్, కార్బైన్, ఎంపీ-5కే సబ్మెషిన్‌గన్, 0.22 రైఫిల్, 5.56 ఎంఎం ఇన్సాస్, 762 ఎంఎం ఏకే 47, టియర్ గ్యాస్ గన్ ఆయుధాల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కామరాజు, ఐటి కోర్ టీమ్ ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

# మొదటి తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి తీసుకొచ్చాం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:

గత ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ అప్పుల కుప్పచేసి ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేసింది... మేము అధికారంలోకి రాగానే ప్రతినెలా మొదటి తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితిని తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా మొలుగుమాడు నుంచి నాగవరప్పాడు వరకు రూ.2.75కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు, చొప్పకట్లపాలెం నుంచి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ.3.40కోట్లు, మామునూరు నుంచి రాజులదేవరపాడు వరకు రూ.90లక్షలు, మామునూరు వయా లక్ష్మీపురం నుంచి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ.2.30కోట్లతో చేపట్టిన బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఆయా గ్రామాలకు వచ్చిన భట్టి విక్రమార్కకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పూలజల్లు కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. అనంతరం చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, సీఎం రేవంత్‌రెడ్డి





నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ఉరుకులు, పరుగులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చటం కోసం ప్రతి రూపాయిని ఖర్చుచేస్తూ ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200లోపు యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలను అమలుచేస్తూ 15రోజుల్లోనే దేశంలో ఎక్కడా జరగని విధంగా ఒకేసారి రుణమాఫీ కింద బ్యాంకు ఖాతాల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా ఇల్లు లేని నిరుపేదలకు గ్రామసభ నిర్వహించి రూ.ఐదులక్షలతో ప్రతి ఇంటిని నిర్మిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500ఇళ్ల మొదటి దశలో నిర్మిస్తామని స్పష్టం చేశారు. మనందరి కల ఇందిరా డైరీ లోగోను ఈరోజు ఆవిష్కరించుకున్నామని వివరించారు. డ్వాక్రా మహిళలకు గేదెలు ఇప్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులమంతా చర్చించామని సంవత్సరానికి మహిళలకు రూ.20వేల కోట్లు వడ్డీలేని లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేకపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రశ్నాపత్రాల లీకేజీ లేకుండా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు బండారు నర్సింహారావు, శీలం ప్రతాపరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, కృష్ణారావు, నాగిరెడ్డి, గంటా తిరుపతమ్మ, శ్రీనివాసరావు, యరమల పూర్ణచంద్రారెడ్డి, లక్ష్మణ్‌రావు, గూడేటి బాబూరావు, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# రూ.100 చెల్లించి టిడిపి సభ్యత్వం పొందిన వారికి రూ.5లక్షల భీమా

### గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

### తెలంగాణలో దేశం పార్టీకి పూర్వవైభవం

### జిల్లా నాయకులు తోటకూరి శివయ్య

కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని ప్రతి గ్రామంలో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ను రూపొందిస్తున్నట్లు టీడీపీ జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, పుచ్చకాయల సత్యనారాయణ తెలిపారు.కామేపల్లి మండలం కొత్త లింగాల ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం వారు పాల్గొని మాట్లాడుతూ....



తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు.టీడీపీ కార్యకర్తలు పదిలంగా ఉన్నారని, ప్రతి గ్రామంలో టీడీపీ సభ్యత్వం నమోదు చేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.టీడీపీ పార్టీ సభ్యత్వం కొరకు రూ.100లు చెల్లించిన వారికి రూ.5లక్షలు ప్రమాద భీమా సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, ములకలపల్లి నాగేశ్వరరావు, తోటకూరి ఉపేందర్‌రావు, పుచ్చకాయల రామకృష్ణ, మల్లికార్జున్, అజ్మీర హరి, నూతలపాటి నాగేశ్వరరావు, గోకర ఉపేందర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆసుపత్రులు,ల్యాబ్‌లకు అనుమతులు తప్పనిసరి



ఇల్లందు,(ప్రభాతవార్త అక్టోబర్ 29:

క్లినికల్ యాక్ట్ ప్రకారం అన్ని ప్రైవేటు అసుపత్రులకు ల్యాబ్ అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటి డెమో ఫైజ్ మొహియుద్దీన్ అన్నారు. ఇల్లందు మండలంలోని పలు ఆసుపత్రులను ఆయన మంగళవారం సందర్శించారు. ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందికి తప్పకుండా అర్హత కల్గిఉండాలని సూచించారు. అర్హత లేని వైద్యం చేసే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇల్లందు సబ్ జైల్‌ను సందర్శించిన జడ్జి



ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ ఇల్లందు సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి మంగళవారం ఇల్లందు సబ్‌జైల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి, జైల్‌లో వసతులను మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయా లేదా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు ఆర్థిక స్తోమత లేని ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సుపరిండెంట్ ఎన్ చంద్రశేఖర్, సిబ్బంది శ్రీనివాస్., సాంబ, దునియా, లీగల్ ఎయిడ్ న్యాయవాది కీర్తి కార్తిక్ పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డిని కలిసిన వేణుగోపాల్



కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్స్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి స్వగ్రామం కామేపల్లి మండలం పాత గ్రామానికి విచ్చేసిన రాంరెడ్డి గోపాల్‌రెడ్డిని అంతర్జాతీయ వాసవి క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కడవెండి శ్రీనివాస్, వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ వి106-ఎ రీజియన్ చైర్మన్ కడవెండి విశ్వనాథ్‌గుప్తా, సామాజిక వేత్త,పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ కడవెండి వేణుగోపాల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డిని శాలువాతో సత్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు.దివంగత మంత్రి, రైతుబిడ్డ రాంరెడ్డి వెంకటరెడ్డి అడుగు జాడలలో నడుచుకుంటూ, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూరైతు సమస్యల పట్ల, రైతు సంక్షేమం పట్ల పూర్తి అవగాహన కలిగిన కుటుంబంగా ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో కూడా పేరు ప్రఖ్యాతులు ఉన్నటు రాంరెడ్డి కుటుంబం నుండి గోపాల్‌రెడ్డిని గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డిని కూడా వారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కేశవపట్నం శ్రీనివాసరావు, కేశవపట్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## సీతారాంపురం పాఠశాలను అభివృద్ధిలోకి తీసుకురావాలి

### -బెక్కంటి శ్రీనివాసరావుకు సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను అందరి సమన్వయంతో అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా పనిచేయాలని నర్సాపురం కాంప్లెక్స్ హెచ్.ఎం, కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. సీతారాంపురం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవి సౌజన్యంతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలకు వచ్చిన కాంప్లెక్స్ హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ దుర్గారావు, పాఠశాల హెచ్.ఎం సుజాతపుష్పశ్రీ, పంచాయతీ కార్యదర్శి మాధవి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సునీత, చిన్నక్క, వరలక్ష్మిదేవీ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ వారికి ప్రత్యేకపూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలతో, పూలమాలలతో అలంకరించి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా బీజేపీ సభ్యత్వ నమోదు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీఎంఎస్ వెంకటేశ్వరరావు, బానోత్ వెంకట్‌లు సంయుక్తంగా మంగళ వారం బూర్గంపహాడ్ మండలం పరిధిలోని వేపలగడ్డ గ్రామంలో విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రధానమంత్రి మోడీ ప్రతి పల్లె అభివృద్ధికి నిధులు సమకూరుస్తూ రైతులకు సంక్షేమ కార్యక్రమాలు పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలంటే బీజేపీ పార్టీ సభ్యత్వం కావాల్సిన వారు స్వచ్ఛందంగా 8800002024 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రైతులు కూడా సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు.

## పవర్ లిఫ్టర్ మోడెం వంశీని అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీని, కోచ్ జీ.వీ.రామిరెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల మోడెం వంశీ అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని భారతదేశానికి బంగారు పతకం తెలవడం పట్ల మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డిలు సన్మానించగా, సోమవారం మోడెం వంశీని ముఖ్యమంత్రికి కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోడెం వంశీని అభినందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, బోగాల శ్రీనివాసరెడ్డి, బుడగం శ్రీనివాస్, భీమవరపు వెంకట్‌రెడ్డి, నవాబు, జీ.వీ.రామిరెడ్డి, మహంతి వెంకటకృష్ణాజీ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట

### -సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో రూ.15లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం కృష్ణసాగర్ ఎస్సీ కాలనీలో కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మునలిమడుగు గ్రామ పంచాయతీలో రూ.10లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, పాయం అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా రక్తదానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ప్రధాన అనుచరుడు గాడి విజయ్ జన్మదినం సందర్భంగా స్నేహితుడు సాయిజగదీష్ ఓ పాజిటివ్ రక్తదానం చేశారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రక్తహీనత కారణంగా బాధపడుతున్న వ్యాధిగ్రస్తుడికి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ శ్రేణులు రక్తదాత సాయిజగదీష్, గాడి విజయ్‌ను ప్రశంసించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని రక్తదానం చేయడం శుభపరిణామమని కొనియాడారు.

## రైతులు ప్రభుత్వ కొనుగోలుకేంద్రంలోనే ధాన్యం కొనుగోలు చేయాలి

*పాలకుర్తి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని కొండాపురం పెద్దతండా కె లో ఏపీఎం పిట్టల నరేందర్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామిగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసే ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యాన్ని 2320, బీగ్రేడ్ ధాన్యం 2300తోపాటు సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని, తేమశాతం 17శాతం మించరాదని, ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు లావుడ్య భాస్కర్‌నాయక్, మాజీఎంపీపీ గద్దం యాకస్వామి, సీసీ వెంకన్న, మంగ శోభన్‌బాబు, బాదావత్ హట్యానాయక్, బాదావత్ మల్లు, బాదావత్ రవి, రవీందర్, బాలునాయక్, శ్రీను, రాజేందర్, ఎల్లన్న, ఈఓఎ సునీత, రైతులు పాల్గొన్నారు.

## లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి సేవలు మర్చిపోలేనివి

*రఘునాథపల్లి, అక్టోబరు 29 ప్రభాతవార్త :*



కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నేత రైతు కిసాన్‌సెల్ కన్వీనర్ లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి సేవలు మర్చిపోలేనివని, ఆయన స్ఫూర్తితో పార్టీని మరింత బలోపేతం చేస్తామని మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, గుడివంశీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం లింగాలసుభాష్‌చందర్‌రెడ్డి దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామల ప్రజలు, కార్యకర్తలు పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వారి కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డా.పి.సుగుణాకర్‌రాజు, పార్టీ నాయకులు రాపోలు రామ్మూర్తి, గొట్టం భాస్కర్, మార్కెట్ వైస్‌చైర్మన్ కొల్లూరు శివకుమార్, దిలీప్‌రెడ్డి, విజయ్‌కుమార్, క్రాంతికుమార్, మినుముల యాదవరెడ్డి, లింగాజీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, పార్టీ మండల అధ్యక్షులు కోళ్లరవి, డైరెక్టర్ రమేష్, పటేల్‌యాదవ్ పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడి

*గణపురం, అక్టోబర్ 29, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో సోమవారం రాత్రి గణపురం పోలీసులు కోడిపందాల స్థావరాలపై దాడులు చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. రెండవ ఎస్ఐ పి.లాల్, సిబ్బంది యాకేష్, రంగయ్య, సందీప్, ప్రశాంత్ లతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కొంతమంది వ్యక్తులు కొత్తపల్లి సమీపంలో మక్తుమ్ అలీ ఇంటి వద్ద స్థలంలో ప్రభుత్వం నిషేదించిన కోడి పందెలను ఆడుతున్నట్లు గుర్తించారు. పది మంది వ్యక్తులు ఉన్నట్లు గుర్తించారు. అందులో ఇద్దరి వద్ద రెండు కోళ్ళు దొరికినట్లు తెలపారు. పందాల వద్ద ఉన్న పది మందిని అదుపులోకి తీసుకొని విచారించగా షబ్బీర్, బాబా మహబూబ్ ఎండి అబ్బాస్ సైదు నన్నే సహేబ్ సాదిక్ ఎండి.సలాబత్ ఖాన్ ఇమామ్ బడేసాహేబ్‌లు ఉన్నట్లు గుర్తించారు. మండల కేంద్రానికి చెందిన వీరందరూ బోళ్ల వ్యాపారం చేసున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. వారి వద్ద నుండి రెండు పందెం కోళ్ళు రూ. 1000 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భూగర్భ జలాల నియంత్రణ పెంపుపై ప్రదర్శన

**కొత్తగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

భూగర్భ జలాల నియంత్రణ పెంపు పై మంగళవారం, కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి వేముల సురేష్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేముల సురేష్, మాట్లాడుతూ నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాలు శాఖ, షేక్ సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతున్న తరుణంలో వర్షపు నీరును ఎలా నిల్వ చేయాలి. ఇండ్లలో, పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో, పరిశ్రమల్లో, ఇంకుడు గుంతలు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలు పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అందుకు ప్రతీ ఒక్కరికి బాధ్యతయుతంగా వ్యవహరించాలని, చెక్ డ్యాంల నిర్మాణం, వర్షపు నీటి ప్రవాహం కట్టల నిర్మాణం చెయ్యాలని, చెట్లు నాటడం ద్వారా వర్షాలు కురిసే అవకాశం ఉంటుందనీ, నీరును వృదా చేయకుండా అందరికీ చైతన్యం కల్పించడానికి క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల పరిరక్షణకు సంబంధించి వ్యాసరచన పోటీలు సైన్స్ ఫెయిర్స్ తదితర పోటీకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత, సాంబయ్య, సుధాకర్, కృష్ణమోహన్, సుబ్బారావు, వనిత, హార్టికల్చర్, వ్యవసాయ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**కొత్తగూడెం, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాల రషిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని మండల డిప్యూటీ తాసిల్దార్ రాజుకు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర నాయ కులు అలువాల నరేష్, మండల అధ్యక్షులు బుర్క నిఖిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన విద్యార్థులకు అందించాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌ల సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న 6350 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోయిన కూడా ఇంకా విద్యారంగం పట్ల సరైన నిర్ణయాలు చేయడం లేదు అని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావాల్సిన రూ. 6350 కోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది అని అన్నారు. కెసిఆర్ నిర్లక్ష్యం కారణంగా విద్యారంగం విధ్వంసానికి గురైందని, కెసిఆర్ అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని, విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండు రాజు, నాయకులు రాంబాబు కిషోర్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కాల్వ కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలి

**జూలూరుపాడు ప్రభాతవార్త :**

సీతారామ ప్రాజెక్టు కాల్వ కింద భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ యంయల్‌ఎకి వినతి పత్రం అందజేసిన మాస్ లైన్ పార్టీ నాయకులు. సీతారామ ప్రాజెక్టు కాల్వ కింద పోడు భూములు కోల్పోయిన రైతులకు జూలూరుపాడు మండలం అన్నారుపాడు గ్రామానికి చెందిన లంబాడి గిరిజన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ మంగళవారం వైరా శాసనసభ్యులు (యంయల్ఏ) మాలోత్ రాందాస్ నాయక్‌కి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు. ఎలకలోడ్డు గ్రామ సమీపాన 17 మంది రైతులు ఉమ్మడిగా గత 20 సంవత్సరాల క్రితం పోడు భూములు సాగు చేసుకొని జీవిస్తున్నామని అట్టి పోడు భూములు సీతారామ ప్రాజెక్టు కాలువ కింద కోల్పోయామని, ప్రభుత్వం వారు మాకు ఎటువంటి నష్టపరిహారాన్ని అందించలేదని రైతులు విన్నవించారు. భూములు కోల్పోయిన మాకు నష్టపరిహారాన్ని అందించాలని కోరుతూ అనేకసార్లు సంబంధిత అధికారులకు, సీతారామ ప్రాజెక్టు ఎస్‌డిసి పాల్వంచ వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తులు పెట్టుకున్నా మా గోడు పట్టించుకోలేదని రైతులు ఆరోపించారు. గతంలో భూములకు పట్టా హక్కు కల్పించాలని కోరుతూ ఆన్‌లైన్లో దరఖాస్తులు పెట్టుకున్నామని ఎఫ్ఆర్సీ కమిటీ సమావేశం జరిగిన సందర్భంగా కాల్వ కింద భూమి కోల్పోయిన మా భూములకు నష్టపరిహారం అందించాలని కోరినామని తెలిపారు. ఎఫ్ ఆర్సి కమిటీ కూడా మా భూములకు నష్ట పరిహారం చెల్లించాలని తీర్మానం చేశారని, కాల్వపనులు మొదలు పెట్టడం వల్ల సర్వేకి అనుకూలంగా లేకపోవడం వల్ల ఎఫ్ఆర్సీ కమిటీ సర్వే చేయలేదని రైతులు ఎమ్మెల్యేకి వివరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కాలువ కింద కోల్పోయిన మా భూములను సమగ్రంగా సర్వే చేయించి, రైతులకు నష్టపరిహారం అందించాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. అందించిన ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో సంప్రదించి నష్టపోతున్న రైతులకు తక్షణమే నష్టపోయారన్ని అందించాలని ఆదేశించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబురాలు




**టేకులపల్లి ప్రభాతవార్త:**

బొమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. ముందుగా దీపాలు వెలిగించి పసుపు, కుంకుమ, పూలతో సంప్రదాయ రీతిలో పూజ నిర్వహించారు. విద్యార్థులందరూ క్రాకర్స్ కాల్చి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. హెచ్ఎం ఎం.జ్యోతిరాణి సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్లు పద్మ, నీరజా షారోన్, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఏండిఏం వర్కర్లు సరోజా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటిపై భిన్నాభిప్రాయాలు

## ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులు

## మద్దులపల్లిని పంచాయితీగా ఉంచాలని ప్రతిపక్షాల డిమాండ్

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**



12 పంచాయతీలలో ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని రెవిన్యూ,గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ డైరెక్టొరేట్‌ఆఫ్ మున్సిపాలిటీకి ప్రతిపాదనలు పంపిన విషయం విధితమే. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలలో కొన్ని గ్రామపంచాయితీలు ఆమోదం తెలుపగా కొన్ని గ్రామపంచాయతీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మద్దులపల్లి గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపటాన్ని మెజార్టీ ప్రజలు వ్యతిరేకించారు.ఈ సభను మరోసారి నిలుస్తామని అధికారులు అక్టోబర్ 29 మంగళవారం మద్దులపల్లి గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో అధికారపార్టీకి వత్తాసుగా మండలపంచాయితీ అధికారి ఏకపక్షంగా వివరించారు. గ్రామ సభలో ప్రజల అభిప్రాయం కోసం సంతకాల సేకరణ చేయగా అధికార పార్టీకి చెందిన నాయకులు సభకు రాని వాళ్ల కూడా ఫోర్జరీ చేసి ఆమోద తీర్మానం చేయించడం జరిగింది. దీనిపై సిపిఐ నాయకులు ఉన్నం రంగారావు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా మొదటి గ్రామ సభ నిర్వహించినప్పుడు మున్సిపాలిటీకి వ్యతిరేకంగా మెజార్టీ ప్రజలు మద్దులపల్లిని మున్సిపాలిటిలో కలపవద్దని పంచాయితీగా ఉంచాలని తెలియజేయడం జరిగింది. మొదటి గ్రామసభ తీర్మానాన్ని కూడా అధికారులకుపంపించాలని ఎంపివోని కోరారు. ఈ విషయంపై ఎంపీవో ఏ తీర్మానాన్ని పంపాలో ఏదో పంపకూడదో తమకు తెలుసునని సమాధానం ఇస్తూ రెండవ సారి నిర్వహించిన గ్రామసభలో ఫోర్జరీ సంతకాలతో సేకరణ చేసిన తీర్మానాన్నివ్రాసి పంపిస్తున్నట్లు తెలపడం జరిగింది. గ్రామసభను మరోసారి నిష్పక్షపాతంగా నిర్వహించి గ్రామ ప్రజల మెజార్టీ అభిప్రాయంమేరకు మున్సిపాలిటీలో కలపాలో లేదో నిర్ణయం తీసుకోవాలన్నారు. మద్దులపల్లి గ్రామంలో 60శాతంఎస్సీలు ఉన్న పంచాయతీలను మున్సిపాలిటీలో కలపడం ద్వారా అనేక రకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మున్సిపాలిటీలో కలపడం ద్వారా జాతీయ గ్రామీణ ఉపాధి పనిని కోల్పోవాల్సి వస్తుందని అంతేకాకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. సామాన్య మానవుడు ఇల్లు నిర్మాణం చేపట్టాలంటే గ్రామపంచాయితీగా ఉండటం వల్ల ఇంటి పర్మిషన్ కోసం తక్కువ అమౌంట్‌ను చెల్లించవచ్చని మున్సిపాలిటీలో కలపడం ద్వారా ఇంటి పర్మిషన్‌కోసం ఎక్కువ మొత్తంలో చెల్లించాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పున:పరిశీలన చేసి మద్దులపల్లిని పంచాయితీగా ఉంచాలని కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# జియో పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి




**పాల్వంచ టౌన్,ప్రభాతవార్త:**

జియో సంస్థ తమ నిర్వహణలో ఉన్న పెట్రోల్ బంక్‌లతో 1 లీటర్ పెట్రోల్‌కు రూ.3 తగ్గించి విక్రయిస్తున్నారని, వారి సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని జియో బిపి మొబైలిటీలో మంగళవారం నుండి నవంబర్ 19 వరకు పెట్రోల్ ధరను లీటర్ రూ.3 తగ్గించనున్నదని, ఉదయం 10 పంటల నుండి సాయంత్రం 5 గంటల వరకకు ఈ రాయితీ ఉండనున్నదని అన్నారు. మొదటి రోజు తగ్గింపు ధరల విక్రయాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జియో పెట్రోల్ బంక్ మేనేజర్ సంజీవ రెడ్డి, మాజీ జెడ్పిటీసీలు యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై.వెంకటేశ్వరరావు, ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి దేవాలయంలో రుద్రహోమం

**పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:**

శ్రీ కనకదుర్గ దేవస్థానం(పెద్దమ్మ గుడి) నందు మాసశివరాత్రి సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటల నుండి రుద్రహోమం యాగశాలలో నిర్వహించబడునని, కావున భక్తులు రూ.1,516 చెల్లించి హోమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎన్.రజనీకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సింగరేణిలో సెక్యూరిటీ



# నియామకాలు చేపట్టి పటిష్టం చేయాలి

**కొత్తగూడెం టౌన్ ప్రభాతవార్త:**

పురుష/మహిళ కార్మికులను సెక్యూరిటీ సిబ్బందిలో రిక్రూట్మెంట్ చేసుకొనుట, మెరుగైన క్వాడర్ స్కీం కొరకు గత 13 సంవత్సరాలకుపైగా సెక్యూరిటీ విభాగంలో రిక్రూట్మెంట్ చేసుకోకపోవడం వలన భద్రతా విభాగంలోని సిబ్బంది ప్రతి నెల తగ్గిపోతున్నారని, కావున సింగరేణిలో భద్రత వ్యవస్థను పటిష్టం చేయడం కొరకు సెక్యూరిటీ సిబ్బందిని భర్తీ చేయవలసిందిగా సెక్యూరిటీ జీఎం శ్రీనివాస్‌కు సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు మాట్లాడుతూ.. ఏరియాలో ఖాళీగా ఉన్న సెక్యూరిటీ విభాగంలోని పోస్టులను భర్తీ చేయాలని, వారికి మెరుగైన కోల్ ఇండియా క్వాడర్ స్కీమును అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిబిటియూగా కోరుతున్నామని తెలిపారు. సింగరేణి కాలేజ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, సురమ్ ఐలయ్య, నాయకులు వీరన్న, రమేష్ పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్మికుల సమస్యలపై సమీక్ష




**కొత్తగూడెం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల కార్మికుల సమస్యలపై మరియు ఆర్‌ఒర్ పదోన్నతులపై సోమవారంఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్ యందు సింగరేణి భవన్‌లో బక్కి వెంకటయ్య ఛైర్మన్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ మరియు ఐదుగురు సభ్యుల సమక్షంలో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ కార్మికుల సమస్యలపై మంరియు ఎస్సీ ఎస్టీ అధికారుల సమస్యలపై కమీషన్ ఛైర్మన్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు పదిహేడు సమస్యలపై విన్నవించడం జరిగింది. అందులో ముఖ్యంగా(1) జీవో నెంబర్ 59లో కోటి రూపాయల కాంట్రాక్టు వర్క్బని రెండు కోట్లకు పెంచి ఇవ్వాలని కోరడంజరిగింది. (2) అట్లాగే ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంకు అవకాశం కల్పించాలని కోరారు. మరియు (3) మారు పేర్లు ఉన్న కార్మికులకు ఒరిజినల్ పేర్లు మార్చుకొనుటకు అవకాశం ఇవ్వాలని కోరండం జరిగింది. (4) అల్లుడుకి ఉద్యోగ విషయంలో ఒక సంవత్సరం ఉన్న నిబంధనలు తొలగించి వన్ టైమ్ సెంటిమెంట్ కింద ఉద్యోగం కల్పించాలని కోరారు. (5) మెడికల్ బోర్డు ఇన్వాలిడేషన్‌లో అధికారులకు కూడాఅర్హత కల్పించాలని కోరారు. (6) ఏరియా లైజన్ ఆఫీసర్లను ప్రమోషన్ వస్తేనే బదిలీ చేయాలని లేకపోతే బదిలీ చేయకూడదు. (7) లైజన్ సెల్ ఆఫీస్‌ను కూడా తర్వరలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నందు ఏర్పాటు చేయాలని కోరారు. (8) మైన్స్ కమిటీ అండ్ సేఫ్టీ కమిటీ, జీయం స్ట్రక్చర్ కమిటీ మీటింగులలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ సభ్యులను కూడా తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ సమస్యలను సానుకూలంగా స్పందించి శ్రీ బక్కి వెంకటయ్య గారు, సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ లబరాం నాయక్ గారిని కోరినారు. అసోసియేషన్ సభ్యులు అందరు కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమలో డా॥ ఈ. రాజేశ్వర్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్స్ యమ్ వి రావు, జాయింట్ సెక్రెటరీ కనుకుల తిరుపతి, ట్రెజరర్ జిమ్మిడి మల్లేష్, కేంద్ర కమిటి సభ్యులు పొనగంటి అంకుష్ మొదలగు వారు పాల్గొన్నారు. ఇట్లు అంతోటి నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ, సింగరేణి కాలరీసు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్.

## మహిళా కార్మికుల, ఉద్యోగుల పని స్థలాల్లో భద్రత కల్పించాలి



**పాల్వంచ టౌన్ ప్రభాతవార్త:**

గత రెండు నెలల కిందట కలకత్తాలోని ఆర్‌జె కార్ హాస్పిటల్‌లో జరిగిన అభయ ఘటనపై సుప్రీంకోర్టు సిబిఐలు సౌజన్యం చూస్తున్నాయని, దోషులను శిక్షించకుండా కాపాడే మార్గం ఎంచుకుంటున్నాయని, దీనిని ఖండిస్తూ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్‌ఎస్సి కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పాల్వంచలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనీ నర్సులు, వర్కర్స్‌లతో ప్రచారం నిర్వహించారు. అనంతరం పాల్వంచ ఏరియా సహాయ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఐఎఫ్‌టియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ దేశానికి ఒక మహిళ రాష్ట్రపతిగా ఉందని, అయినా మహిళల పట్ల రక్షణ చట్టాలు రావడంలేదని నిర్ణయాలను చట్టాలు వచ్చినా అవి నిరూపయోగంగా మారే పరిస్థితి కనిపస్తుందని, ఉన్నవాడికి చట్టాలు చుట్టాలు అనే రీతిలో ఉన్నాయని వారన్నారు. కార్మిక మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు ఏరియా సహాయ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు, వర్కర్స్, ట్రైనీ నర్సులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లల పంపిణీ



**ఆళ్ళపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

మండలకేంద్రంలో చెరువుల్లలో చేపపిల్లలు వదిలేందుకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమం మంగ్లవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మత్స్యశాఖ అధికారుల సూర్యప్రకాష్,అనీల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యదర్శులకు మండల వ్యాప్తంగా సుమారు 19750 ఉచిత చేపపిల్లల పంపీణీచేశారు అనంతరం చేపపిల్లలను గ్రామపంచాయితీలలో ఉన్న గ్రామల చెరువులల్లో ప్రజలు చేపపిల్లలను వదిలివేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు రామనర్సయ్య మాజి ఉపసర్పంచ్ కొమరం ప్రభాకర్ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజోన్నలకు క్వింటాకు 2550 కొనుగోలు చేయాలి

**ఆళ్ళపల్లి అక్టోబర్ 29 ప్రభాతవార్త:**



మండలకేంద్రంలో రైతులు పండించిన మొక్కజోన్నల పంటకు వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజోన్నలకు దరలు ఎక్కువగా ఉన్న మండలంలో వ్యాపారస్తులు మొక్కజోన్నలకు క్వింటాకు 2250 రూ కోనుగోలు చేస్తున్నారని,సీపీఐఎంఎల్ ప్రజాపంథా మండల కమిటి పూసం రాంభాబు,గొగ్గల కృష్ణ అన్నారు మంగ్లవారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ ఒకపక్క పట్టణప్రాంతంలో వ్యవసాయ మార్క్‌ట్‌లో మొక్కజోన్న రేటు 2700రూ ఉన్న ఇంకా పేరుగుతూ ఉంటే మండలంలో వ్యాపరుస్తులు వారు నిర్ణహించిన దరకు 2250 రూ మొక్కజోన్నలు కొనుగోలు చేస్తున్నారని తక్షణమే వ్యాపరస్తులు వ్యవసాయ మార్క్‌ట్‌లో దర అనుగుణంగాక్వింటాకు 2700 పెట్టి కొనుగోలు చేయాలని న్యాణత పేరుతో కోతవిదించడం లాంటివి చేయకూడదని రైతులకు న్యాయం చేయాలని వారన్నారు.

## దివ్యాంగులకు బస్ పాస్‌లు పంపిణీ

**ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

మాజీ జెడ్పీటిసి బత్తుల అంజి ఆర్థిక సహకారంతో దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లు పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని 194 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.50ల చొప్పున రూ.9700లను బత్తుల అంజి బస్‌పాస్‌ల నిమిత్తం ఇచ్చారు. ఈ మేరకు స్థానిక ఎస్‌ఐ కిన్నెర రాజశేఖర్, సత్తుపలి ్ల డిపో మేనేజర్ రాజ్యలక్ష్మిలు దివ్యాంగులకు బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లు అందించేందుకు ముందుకు వచ్చిన మాజీ జెడ్పీటిసి బత్తుల అంజిని అభినందించారు. సేవాగుణం కలిగి ఉండటం గొప్పవిషయమని అన్నారు. ఈ బస్‌పాస్‌లతో ఆర్‌టిసి బస్సులలో దివ్యాంగులు 50శాతం రాయతీతో ప్రయాణించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు అవుట్ ఫాల్ గేట్‌వద్ద మృతదేహం లభ్యం

**కూసుమంచి, అక్టోబర్29 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ అవుట్‌ఫాల్ గేట్ల వద్ద ఓ మృతదేహం లభ్యమైంది. మంగళవారం అవుట్‌ఫాల్ గేట్‌లవద్ద మృతదేహం తేలియాడుతుండడం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందిచారు. స్థానికి గజ ఈతగాళ్ల మృతదేహాన్ని బయటికి తీశారు. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడు ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామస్తుడు పసుపులేటి రామకృష్ణగా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

## భూగర్భ జలాల సంరక్షణపై అవగాహన



**ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

మండల కేంద్రం ములకలపల్లి టిజిడబ్ల్యూఆర్ఇఐఎస్ బాలికల పాఠశాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూగర్భజలశాఖ ఆధ్వర్యంలో భూగర్భ జలాల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీ ఫర్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ ఎడ్యుకేషన్ డవలప్‌మెంట్(సీడ్) ఎన్జీఓ ద్వారా మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భవిష్యత్ తరాల కోసం సుస్థిర భూగర్భ జల వనరులపై దృష్టి సారించి నేషనల్ హైడ్రోలజీ ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కల్పించారు. ముఖ్యంగా భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్ళు, స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యలు గురించి విద్యార్థులకు మ్యాజిక్‌షో ద్వారా వివరించారు. నీటి సంరక్షణ పద్దతులు, భూగర్భ జల వనరులను కాపాడుకోకుంటే భవిష్యత్ తరాలకు ఏ విధంగా ఇబ్బందులు ఎదురౌతాయి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భవిష్యత్ తరాల కోసం భూగర్భజలాలను ఎలా కాపాడుకోవాలో అనే అంశంపై చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జల అధికారి, మండల ప్రత్యేక అధికారి మహాలక్ష్మి, ఎంపిడిఓ లక్ష్మయ్య, ఎంపిఓ తిరుపతి, జియోఫిజిసిస్ట్ ఎ ప్రశాంత్, హైడ్రోజియాలజిస్ట్ నాగ బ్రహ్మచారి, ఎన్‌జిఓ సునీత, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయం ముట్టడి

**ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

విద్యారంగ సమస్యలపై భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో మంగళవారం తహాశీల్దార్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటి సభ్యులు రామ్‌చరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజ్ రిఎంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని కళాశాలల యాజమాన్యాలు స్వయంగా కళాశాలలు బంద్ చేసి ఆందోళన చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు. పేద, మద్యతరగతి విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు. చదువులు పూర్తిచేసుకొని పై చదువులకు వెళ్ళే క్రమంలో యాజామాన్యలు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్‌లు ఇస్తామనడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రిఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం సమస్యలపై తహాశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్‌సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధం

**ములకలపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధమైన సంఘటన మంగళవారం మండలంలోని తిమ్మంపేటలో చోటు చేసుకుంది. తిమ్మంపేట గ్రామానికి చెందిన వగ్గెల రాజకు చెందిన పూరిగుడిసెలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి. గమనించిన స్థానికులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి బిందెలతో మంటలను అదుపుచేయడంతో ఇల్లు పాక్షికంగా కాలిపోయింది. కాగా ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది.

# వ్యవసాయ రుణాల మాఫీకి తెల్లరేషన్ కార్డు ఆధారం దేనికి

## - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు

*చింతకాని అక్టోబర్ 29, ప్రభాతవార్త :*

వ్యవసాయ రుణాల మాఫీకి తెల్ల రేషన్ కార్డు ఆధారం దేనికని, ఆనాడు తెల్ల రేషన్ కార్డు ద్వారానే ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చిందా, ఇదంతా కాలయాపన కోసమేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు ఘాటుగా విమర్శించారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో సీపీఎం 9వ మండల మహాసభ మంగళవారం జరిగింది. ఈ మహాసభ అధ్యక్ష వర్గంగా వత్సవాయి జానకిరాములు, ఆలస్యం రవి, అరుణ వ్యవహరించారు. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా సీపీఎం సీనియర్ నాయకలు తెగుళ్ల నాగులు సీపీఎ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మహాసభలో పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసిందని, కానీ ఆ వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. రైతుల రుణమాఫీ పై క్యాబినెట్ కమిటీ నిర్ణయం చేసి అమలు చేయవచ్చునన్నారు. తాము అధికారంలోకొస్తే రైతు భరోసా రూ.15 వేలు, రైతు రుణమాఫీ రెండు లక్షలు పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీలను అమలు

చేయకుండా కాలయాపన చేయటం దేనికంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ పై రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లిన దేవుళ్ళపై ప్రమాణం చేశాడని ఎద్దేవా చేశారు. కొంతమందికి రుణమాఫీ చేసి అందరికీ రుణమాఫీ చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం దారుణం అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాము వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మంలో ఘోరావ్ చేస్తే స్పష్టమైన సమాధానం చెప్పలేదన్నారు. ప్రజలను మోసం చేస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం వెయ్యిమంది రైతులతో తాము పాదయాత్ర చేశామని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల సొంత జిల్లాలో ముగ్గురు మంత్రులుగా ఉండి కూడా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన వారిని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టుల నిర్మానం కోసం ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కమిటీ వేసిందని, ఆ కమిటీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు బలం పెరుగుతుందన్నారు. పక్కనే గల శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్రంలో బీజెపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని, ఈ మతోన్మాద రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలని లేకపోతే దేశానికి ప్రమాదం జరుగుతుందని హెచ్చరించారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకి విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో బీజెపి ప్రభుత్వం గంగా నది నీటితో శివాలయాలను శుద్ధి చేస్తామని ప్రకటించిందని, ఈ గంగానది నీటిని తీసుకువెళ్లే రహదారులలో ముస్లిం మైనార్టీల పేర్లతో షాపులు ఉంటే దాడులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం దారంణం అన్నారు. సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతిక కాయాన్ని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థులు తీసుకెళ్లి నివాళులర్పించారని, అంతటి ఘనత ఈ దేశంలో మరెవ్వరికీ దక్కలేదన్నారు. నిర్బంధాలను ఎదుర్కొంటూ పోరాటరంగంలో నిలబడాలన్నారు. భవిష్యత్తు అంతా కమ్యూనిస్టులదేనని, సీపీఎం శ్రేణులు ఈ వాస్తవాలను గ్రహించి నిరుత్సాహపడకుండా ప్రజలలో ఉంటూ నిర్భంధాలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఒడిశాలో ముస్లింలు తమ పొలాలు అమ్ముకోవాలంటే ముఖ్యమంత్రి అనుమతి తీసుకోవాలని బీజెపి ప్రభుత్వం చట్టం చేయబోతుందని ఇది ఎక్కడ న్యాయం అంటూ ఆయన ప్రశ్నించారు. తొలుత సంతాప తీర్మానాన్ని సీపీఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రవేశపెట్టారు. మండల మహాసభ నివేదికను గోపాలరావు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు, సీపీఎం మధిర రూరల్, ఎర్రుపాలెం కార్యదర్శులు మందా సైదులు, మద్దాల ప్రభాకర్, సీపీఎం సీనియర్ నాయకులు పాపినేని రామనర్సయ్య, శీలం నరసింహారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

: నూతన మండల కార్యదర్శి ఎన్నిక...

మండల పరిధిలో కొదుమూరు గ్రామానికి చెందిన రాచబండి రాముని సీపీఎం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ 24 మంది మండల కమిటీ సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా మడిపల్లి గోపాలరావు, వత్సవాయి జానకిరాములు, మద్దిని బసవయ్య, యజ్ఞ నారాయణ, గడ్డం రమణ, దేశబోయిన ఉపేందర్ ఇంకా మరికొందరితో ఈ కమిటీలో ఎన్నికయ్యారు.






మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రూ.26 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



*బోనకల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త*

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజా సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తుందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని రావినూతల నుంచి పొద్దుటూరు వరకు రోడ్డు,



భవనాల శాఖచే 11 కిలోమీటర్ల రహదారి విస్తరణ, పటిష్ట పనులు రూ.26 కోట్లతో చేపట్టడం జరిగింది. ఈ పనులకు భట్టి విక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేపడుతుందన్నారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు రూ.26 కోట్లతో రెండు లైన్ల రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు ఆర్డిఓ ఎల్.రాజేందర్ గౌడ్, బోనకల్ తహసీల్దార్ ఎ.పున్నం చందర్, ఎంపిడిఓ శ్రీదేవి, ఆర్అండ్‌బి ఈఈ తానేశ్వర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ చేసుకున్న ఉపాధ్యాయులకు ఓటుహక్కు కల్పించాలి

*బోనకల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త*



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకున్న ఉపాధ్యాయులు సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించాలి లేకుండా బిఎల్ఓలు డైరెక్టుగా ఎంక్వైరికిఇ వచ్చినపుడు వారికి ఆధారాలు చూపిస్తే సరిపోతుందా అనే విషయంపై యుటిఎఫ్ నాయకులు తహసీల్దార్‌ను కలిసి చర్చించారు. మంగళవారం తహసీల్దార్ పున్నం చందర్‌ను కలిశారు. ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు ఆన్‌లైన్ చేసుకున్నప్పటికీ ఆఫ్‌లైన్ ఆప్లికేషన్ కూడా వారి స్థానిక మండలాల్లో సమర్పించాలని సూచించారు. సంఘం తరుపున ఆన్‌లైన్ చేసుకున్నా ఉపాధ్యాయుల వివరాలకు అనుగుణంగా బిఎల్ఓలు విచారణ చేసి ఓటుహక్కు కల్పించే విధంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, నాయకులు సద్దాబాబు, చిన్న రంగారావు, గోపాలరావు పాల్గొన్నారు.

## తెలంగాణలో పార్టీ పూర్వవైభవానికి సభ్యత్వ నమోదు నాంది కావాలి



*మధిరరూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి సభ్యత్వ నమోదు నాంది కావాలని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. మంగళవారం మధిరలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్‌బాబుతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల, పట్టణ గ్రామ పరిధిలో వేగవంతం చేయటానికి త్వరలో అవసరమైన కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. తనను జిల్లా కన్వీనర్‌గా నియమించిన పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంగాల రామకోటి, మార్నీడి పుల్లారావు, చెరుకూరి కృష్ణారావు, యలమంచిలి శివ, దేవభక్తుని వెంకట్, మాదాల నర్సింహారావు, మైనీడి జగన్, చెన్నం స్వామి, గడ్డం రమేష్, పత్తిపాటి కృష్ణారావు, నాగులవంచ శ్రీనివాసరావు, మేడా వెంకటేశ్వరరావు, అంగడాల గోపి, చావా రాము, వాసిరెడ్డి ఈశ్వర్‌రావు, చావా అప్పారావు, తిరుపతి, కృష్ణ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కన్వీనర్‌గా నియమితులైన డాక్టర్ వాసిరెడ్డి రామనాథంకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## దీపాల ఆకారంలో అలరించిన విద్యార్థులు...



*ముదిగొండ అక్టోబర్ 29, ప్రభాతవార్త:*

దీపావళి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని యడవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో దీపం ఆకారంలో కూర్చోబెట్టి దీపావళి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియేచేశారు. ఈ సందర్భంగా భారతదేశ యొక్క సంస్కృతి, సంప్రదాయాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, రెండు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన గౌడ్

*రాజాపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :*

రాజాపేట మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మంగళవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతోడి.ఎం.ఎఫ్.సి నిధుల ద్వారా మంజూరి అయిన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు నమిల కేదారి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి పెద్దపీట





**రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి**

**తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఎస్ఆర్ట్రస్ట్ ద్వారా బాలికలకు సైకిళ్లను పంపిణీ చేసిన మంత్రి**

**ఖమ్మం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్య,వైద్యంలో మౌళిక వసతుల కల్పన అభివృద్ధికి చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి తిరుమలాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8,9,10వ తరగతి బాలికలకు పిఎస్ఆర్ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టపడితే ఫలితం ఉంటుందని కష్టం ద్వారా వచ్చిన ఫలితమే నిలబడుతుందని ఆనందాన్ని ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు, బాధలు పడి, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచి స్తారని పిల్లలు తమ తల్లిదండ్రులు వారేదైతే కావాలని కోరుతారో, వారి ఆశలను నెరవేర్చా ల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ప్రవైటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారాలని, ప్రభుత్వం 637 కోట్లు ఖర్చు చేసి పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు తెలిపారు. ప్రవేటులో చదివితే మంచి డాక్టర్లు ఇంజనీర్లు అవుతారని అనుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు. విద్య లేనిది మనుగడ లేదని భావించిన ప్రభుత్వం పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూ దదని, 10వేల మందిని ఉపాధ్యాయులుగా నియమాకం చేసిందన్నారు. ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని, విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను వెలికి తీయుటకు స్కిల్ యూనివర్శిటీల ఏర్పాటు చేస్తుందన్నారు. ఫోర్త్ సిటీలో ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ ప్రారంభం చేసుకున్నట్లు ఇందుకై బ్రహ్మాండమైన భవన నిర్మాణం చేసుకోనున్నట్లు తెలిపారు. మహీంద్రాని చైర్మన్గా నియమించుకొని మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్లలో బ్రాంచ్లు ఏర్పాటు చేసుకుంటున్నట్లు రాబోయే రోజుల్లో పాలేరులో బ్రాంచి ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా మీరే పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థితికి రావాలన్నా రు. నియోజకవర్గంలోని 4మండలాల్లో హైస్కూ లుకు 2లక్షల చొప్పున 8లక్షలు సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు మంత్రి మంజూరు చేశారు. కొద్ది రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. నియోజకవర్గంలో 8,9,10 ఇంటర్ చదివే బాలికలకు పిఎస్ఆర్ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్లను అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇది ప్రతి సంవత్సరం జరిగే ప్రక్రియ అని, ఈ సంవ త్సరం 4వ తరగతి చదివే బాలికలు 8వ తరగతికి రాగానే సైకిల్ అందజేస్తా మని ఆయన అన్నారు. భవిష్యత్తులో బాలురకు ఏంచేయాలో ఆలోచించనున్నట్లు మంత్రి తెలిపా రు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెంచే బాధ్యత టీచింగ్,నాన్ టీచింగ్ అధికారులు, సిబ్బందిని ప్రతి హైస్కూల్లో 200 మందికి మించి విద్యార్థుల నమోదు తప్పనిసరిగా ఉండాలని, ఆ దిశగా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధ కార్యచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మంచి ఫ్యాకల్టీ మెరుగైన బోధనతో సేవలందించి విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభి వృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్బాబు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయకుమారి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాలిపేరు ఆయకట్టు రైతాంగంతో సమావేశం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** తాలిపేరు ప్రాజెక్టు కింద సాగు చేసుకుంటున్న దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన రైతాంగంతో బుధవారం ఒక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద రైతులతో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఈ సమావేశానికి ఆయకట్టు రైతాంగం హాజరు కావాలని సమావేశంలో ముఖ్య అతిధిగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పాల్గొననున్నట్లు ఈఈ తెలిపారు.

## రోడ్డుపై పడేసిన ఉత్తరాలు

**-పోస్టల్ శాఖ సిబ్బంది తీరుపై విమర్శల వెల్లువ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీ నగరం గ్రామంలో ఎస్బిఐ బ్యాంకు సమీపంలో ప్రధాన రహదారిపై పోస్టల్ శాఖ ప్రజలకు అందించాల్సిన ఉత్తరాలు రోడ్డుపై పడి ఉండడంతో పలు విమర్శలకు తావిస్తుంది. దుమ్ముగూడెం మండలం సీతా రాంపురం బ్రాంచ్ పోస్టు ఆఫీసు పరిధికి సంబంధించిన కొన్ని ఉత్తరాలు లక్ష్మీనగరం గ్రామంలోని రహదారిపై కనిపించడంతో మంగళవారం కనిపించడంతో ఆ రహదారిపై వెళ్లే వ్యక్తులు ఆ ఉత్తరాలు ఎస్బిఐకు సంబంధించినవి అనుకుని లక్ష్మీనగరం ఎస్బిఐ సిబ్బందికి అందించారు. సిబ్బంది వాటిని పరిశీలించి ఈ ఉత్తరాలు లక్ష్మీనగరం బ్యాంకు అడ్రస్సుకు సంబంధించినవి కావని నిర్ధారించుకుని అట్టి ఉత్తరాలను దుమ్ముగూడెం సబ్ పోస్టు కార్యాలయంలోని పోస్టుమాస్టర్కు అందజేశారు. సీతారాంపురం బ్రాంచ్ పోస్టు ఆఫీసు పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలకు చెందిన ఆ ఉత్తరాలు ఉత్తరాలపై ఉన్న అడ్రస్సుకు చెందిన వ్యక్తులకు అందించాల్సి ఉండగా ... సిబ్బంది నిర్లక్ష్యంతో రోడ్డుపై పడి ఉండడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. తపాలా శాఖ సిబ్బంది తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖ అధికారులు లక్ష్మీనగరం గ్రామంలో పడేసిన ఈ ఉత్తరాల పరిస్థితిపై తగిన విచారణ చేసి సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పెట్రోలు బంక్లో కల్తీ మాయాజాలం

**వెలుగుచూసిన నమ్మలేని నిజాలు**

**పట్టించుకోని అధికారులు**

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :** పెట్రోలు ధరలు అసలకే మండిపోతుంటే , అందులో కల్తీ చేస్తూ కొందరు ధనార్జనకు పాల్పడుతున్న వైనం దమ్మపేట పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు ఆరోపిస్తున్న వివరాల మేరకు అశ్వారావుపేట మండలానికి చెందిన వ్యక్తి స్థానికంగా ఓ ఆటో మొబైల్స్ షాపు నడుపుకుంటూ ప్రతి రోజు తన స్వగ్రామం ద్విచక్రవాహనంపై వెళ్ళి వస్తుంటాడు. ఈ క్రమంలో తన ద్విచక్రవాహనంలో ఇందనం లేకపోవడంతో దగ్గరలో ఉన్న పట్టణంలోని ఓ పెట్రోలు బంక్లో 190రూపాయల పెట్రోలు పిల్ చేయించుకున్నాడు. అక్కడి నుండి దాదాపుగా రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న శివాలయం సమీపంలోకి వెళ్ళే సరికి తన ద్విచక్రవాహనం మొరాయించింది. దాంతో ఆ వ్యక్తి బైక్ మెకానిక్ ను సంప్రదించి బైకును షెడ్ కు నెట్టుకెళ్ళారు. అక్కడ అన్ని విధాలుగా పరిశీలించి చూడగా కార్బ్యూటరీని చెక్ చేశారు. దానిలో పెట్రోలు తీసి బైక్కు ఉన్న కార్బ్యాటరీ శుభ్రపరిచే క్రమంలో పెట్రోలు ఓ పెట్రోలు శాతం లేదని మెకానిక్ గమనించారు. పెట్రోలు ఎక్కడ ఫిల్ చేయించావని అనుమానంగా ప్రశ్నించగా దగ్గరలో ఉన్న బంక్లో తీసుకున్నానని సమాధానం ఇవ్వడంతో బైక్ మెకానిక్ నిర్ఘాంతపోయాడు. వెంటనే బైక్లో ఉన్న మిగతా పెంట్రోలు కూడా తీసి ఓ బాటిల్ లో ఫిల్ చేయగా కేవలం 700 మి.లీ. మాత్రమే పెట్రోలు రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. అప్పుడే పావుగంట క్రితం బంక్లో 190రూపాయలకు తీసుకున్న పెట్రోలు ఇంతలోనే ఇలా ఎందుకు అయ్యిందో తెలియక ఆశ్చర్యపోవడం జరిగింది. పెట్రోలు బంక్ వద్దకు వెళ్ళి పంపు ఆపరేటర్ ను ప్రశ్నించగా నేను కరక్ట్ గానే పెట్రోలు పోశాను అని సమాధానం ఇవ్వడంతో స్థానికంగా ఉన్న కొందరు మీడియా దృష్టికి ఈ విషయాన్ని చేరవేశారు. విషయం తెలుసుకుంటున్న క్రమంలోనే కొందరు వ్యక్తులు మీడియా వారికి ఫోన్ చేసి అక్కడ విషయం బయటకు



రాకూడదంటూ చెప్పడం జరిగింది. వివరాలన్నింటిని సేకరించుకొని బంక్ యాజమాన్యాన్ని వివరాలు అడిగేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు. మరుసటి రోజు వెళ్ళి ప్రయత్నించగా మీటింగ్ లో ఉన్నామంటూ కాలయాపన చేశారు. చివరకు ఫోన్లో స్పందిస్తూ ఆ పెట్రోలుకు మాకు ఎటువంటి సంబంధం లేదనడం తో ఆ యజమానికి ఎంత బాధ్యత ఉందోననే విషయం తెలుస్తుంది. ఎవరికీ సంబంధం లేనప్పుడు ఆ బైక్ లోకి కల్తీ పెట్రోలు ఎలా వచ్చిందనేది ప్రశ్నగా మిగిలింది. ఇక్కడ ద్విచక్రవాహనదారులు ఆలోచిం చాల్సిన విషయం ఏమంటే 190 రూపాయలకు ఎంతవరకు పెట్రోలు వస్తుంది.? దాదాపుగా 1.75 పాయింట్స్ రావాల్సి ఉంటుంది. కానీ బాదితుడు దగ్గర మాత్రం 800మి.లీ. లు మాత్రమే ఎందుకు బైక్ నుండి బయటకు వచ్చింది. ? ఆ పెట్రోలు కల్తీ ఎలా జరిగింది...? బంక్లో జరిగిందా..? లేక బయట జరిగిందా..? అనే విషయాలు ఆలోచించాలి. ఒక వేళ బయట జరిగిందనుకుంటే ప్రతి రోజు రాత్రి సమయంలో అడవిదారినుండి తన స్వగ్రామానికి వెళ్ళాల్సిన వినియోగదారుడు కల్తీ చేసుకొని పెట్రోలు బంక్పై ఆరోపిస్తాడా...? దానివలన అతనికేమైనా లాభం ఉంటుందా..? ప్రతి రోజు కూడా అదే బంక్లో పెట్రోలు పోసుకునే వ్యక్తికి ఈ రోజే ఎందుకు కల్తీ జరిగింది..? ఒక వేళ పంప్ ఆపరేటర్ మోసం చేయాలనే అనుకుంటే గనుక ఈ ఒక్క బైక్ లోనే చేస్తాడా..? తర్వాత కొట్టిన బాటిల్స్లో నాణ్యమైన పెట్రోలు ఎలా వచ్చింది..? అనే ప్రశ్నలు స్థానికులను కలిచివేస్తున్నాయి. వాస్తవంగా ప్రతి బంక్లో స్టాక్ సామర్థ్యం తర్వాత డ్రైస్టాక్ అంటూ దాదాపుగా 2000 లీటర్ల పెట్రోలు అండర్ గ్రౌండ్ లో ఉన్న ట్యాంక్ లలో నిల్వ ఉండాల్సి ఉంటుంది. దానికి తోడుగా అత్యవసర సమయాలలో అవసరమైన వారికి కూడా 500 లీటర్ల మేరకు నిల్వ ఉండాల్సి ఉంటుంది. ఇది సక్రమంగా బంక్ యాజమాన్యాలు క్రమం తప్పకుండా పాటించాల్సి ఉంటుంది. ఇలా పాటించనప్పుడు ఖాళీగా ఉన్న ట్యాంకర్లలో నీటి శాతం పెరిగే అవకాశం ఉంటుందని కొందరు మాజీ బంక్ యాజమాన్యాలు తెలుపుతున్నాయి. అదే విధంగా పెట్రోలు కూడా రెండు రకాలుగా సరఫరా అవుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇ2 పెట్రోలు, స్పీడ్ పెట్రోలు సరఫరా అవుతుందని తెలుస్తుంది. ఇ2 పెట్రోలు వలన నాణ్యత గల పెట్రోలు కూడా నీరుగా మారే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఒక వేళ బంక్ సిబ్బందికి సంబంధం లేని విషయం ఐనప్పుడు స్థానికంగా ఉన్న ఓ వ్యక్తి ద్వారా బైక్ రిపేరుకు అయ్యేఖర్చులు నిమిత్తం కొంత నగదు, 200రూపాయలకు పెట్రోలు అధనంగా నష్టపరిహారంగా ఎందుకు చెల్లించారో ఆలోచించాల్సి ఉంది. బంక్ల్లో మాయాజాలం పట్టుకునేది అధికారులే తప్ప, సామాన్య మానవులకు అంతుచిక్కదనేది మరొక్కసారి అక్షరాల రుజువుచేశారు.

బంక్లో ఘరనా మోసాలు జరగడం లేదనుకుంటే ఇంతంత లాభార్జన ఎలా సాధ్యపడుతుందో వినియోగదారులే ఆలోచించాలి.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# యస్‌బిఐటిలో ముగిసిన యాంటీ నార్కోటిక్స్ సదస్సు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**




స్థానిక యస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన యాంటీ నార్కోటిక్స్ అవగాహన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్తుపై దృష్టి కేంద్రికరించాలని, తోటి విద్యార్థులను జాగృత పరచడంలో సహకరించటం ద్వారా దేశ పురోగతికి తోడ్పడాలని ఆయన తెలిపారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ముఖ్యవక్తగా పాల్గొన్న డిప్యూటి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నార్కోటిక్స్ విభాగము మధు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడుక వల్ల విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని మరియు ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నామని, నార్కోటిక్స్‌గా పరిగణించబడే డ్రగ్స్‌ను వాటి పర్యావసానాలు, బాధితులు, వ్యాపారులపై చట్టప్రకారమైన చర్యలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి, ప్రిన్సిపల్ డా.జి. రాజ్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, డా.యన్.శ్రీనివాసరావు, డా.జె.రవీంద్రబాబు, హెచ్ఒడిలు డా.కె.అమిత్ బింధాజ్, డా.టి.చరణ్‌సింగ్, డా.కె.స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**

నగరంలో 11వ డివిజన్ కవిరాజ్‌నగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి షాపింగ్ షట్టర్లని టౌన్ ప్లానింగ్ సిబ్బంది డిఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి తొలగించడం జరిగింది. 43 డివిజన్‌లో ప్రశాంతి హాస్పిటల్ నుంచి జెఆర్‌ప్రసాద్ హాస్పిటల్ వరకు ఉన్నటువంటి రోడ్డు మీద డబ్బాకోట్లు, బోర్డులు ఉన్నందున వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నందున వీటి వల్ల ట్రాఫిక్‌జామ్ ఎక్కువ అవుతున్నందున ఈ రోజు ఉదయం రోడ్డు మీద పెట్టినటువంటి డబ్బాకోట్లని, బోర్డులని ఆక్రమణలను తొలగించడం జరిగింది. ఇకపైన ఈ రోడ్‌లో ఎవరు బోర్డులు గాని, డబ్బా కొట్టులుగాని పెట్టరాదని పెట్టిన యెడల ఆ స్థల యజమానికి ఫైన్ విధించడం జరుగుతుందని టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చెప్పడం జరిగింది.

## నగరంలో 9వ డివిజన్‌లో స్వచ్ఛ దీపావళి

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 9వ డివిజన్ రోటరినగర్ పార్కులో స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ డివిజన్ కార్పొరేటర్ స్థానిక ప్రజలు శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆ డివిజన్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# మలీదు జగన్ చిత్రపటానికి పలువురు నేతలు నివాళులు

**ఖమ్మంకార్పొరేషన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**




నగరంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో సోమవారం గుండెపోటుతో మరణించిన 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ చిత్రపటానికి పూలమాలలువేసి పలువురు నేతలు నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, సింగు రాజయ్య, తాతా రఘురాం, లక్ష్మణ్‌రావు, బోడ శ్రావణ్‌కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డివిజన్లలో శానిటేషన్ పనులను పరిశీలించిన అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



నగరంలో శానిటేషన్ పనుల గురించి అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ శెటిఉల్లా 43,44.50,51 డివిజన్లలో మంగళవారం పర్యటించారు. ఆ డివిజన్‌లో పనులు ఎలా జరుగుతున్నాయి, డివిజన్‌లో చెత్తకుప్పలు ఏమైనా ఉన్నాయా అనేది పరిశీలించడం జరిగింది. ఆ డివిజన్‌లో ఉన్నటు వంటి పార్కులో మెయింటినెన్స్ ఎలా ఉన్నది అనేది పరిశీలించారు. 51వ డివిజన్‌లో సెంట్రల్ లైబ్రరీ దగ్గర డెబ్రిస్ తొలగించకుండా చాలా రోజుల నుంచి అలానే ఉంచుతున్నందున ఈ రోజు అసిస్టెంట్ కమీషనర్ వెళ్లినప్పుడు కూడా అలానే ఉన్నందున జవాన్ అయినటువంటి లక్ష్మీనారాయణనని ఆ డేబ్రిస్‌ను గంట లోపల తొలగించి తనకు ఫోటోలు పంపాలని ఆదేశించడం జరిగింది. ఒక వేళ పంపని ఎడల వారిపై శాఖపరమైన చర్యలు చేపడతామన్నారు. డివిజన్‌లో ఎక్కడ డేబ్రిస్ గాని చెత్తకుప్పలు గాని కనపడవద్దని సంబంధిత జవాన్లకు చెప్పడం జరిగింది.

## కార్పొరేటర్ జగన్ భౌతికకాయాన్ని సందర్శించిన మంత్రులు తుమ్మల, పొంగులేటి



### ఎన్‌టిఆర్ సర్కిల్ నుంచి బల్లేపల్లి జగన్ నివాసం వరకు భారీ ర్యాలీ

**ఖమ్మం కార్పొరేషన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**

బల్లేపల్లి 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ ఆదివారం ఉదయం 11గంటల సమయంలో హార్ట్‌ఎటాక్ రావడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హుటాహుటిన సికింద్రాబాద్‌లోని కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. ఆదివారం నుంచి సోమవారం వరకు చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఆ విషయం తెలుసుకున్న ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జగన్ భౌతికకాయాన్ని సందర్శించారు.

సోమవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఎన్‌టిఆర్ సర్కిల్ నుంచి భారీ జనసమూహం మధ్య జగన్ పార్థీవ దేహంతో బల్లేపల్లిలోని జగన్ ఇంటి వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు భారీ ఊరేగింపు చేశారు.

అనంతరం జగన్ ఇంటి వద్ద భౌతికకాయల్ని మంత్రులు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్, ఖమ్మం కమీషనర్ అభిషేక్ అగస్త్య, మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డియం అండ్ హెచ్‌వోగా డాక్టర్ కళావతిబాయి

**ఖమ్మం, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



డియంఅండ్‌హెచ్‌వోగా డాక్టర్ బి.కళావతి బాయి మంగళవారం నియమితుల య్యారు. ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంవో సివిల్ సర్జన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కళావతిబాయి గతంలో ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్‌తో పాటు పలు జిల్లాలో ఆమె డియం అండ్ హెచ్‌వోగా విధులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పోస్టులను ఇంచార్జ్ డియం అండ్ హెచ్‌వోగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు డాక్టర్ బి.కళావతిబాయి ఖమ్మం డియంఅండ హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు డియంఅండ్‌హెచ్‌వోగా పని చేసిన వి.సుబ్బారావు తిరిగి తన యదా స్థానమైన డిటిసివో పోస్టుకు వెళ్లనున్నారు.

## ఆదివాసీ యువతకు వాలీబాల్ కిట్ వితరణ

పినపాక, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామమైన సుందరయ్య నగర్ కాలనీలో ఆదివాసీ యువతకు ఇ.బయ్యారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్ వాలీబాల్ కిట్‌ను మంగళవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలుకు, సంఘ విద్రోహ చర్యల వైపు ఆలోచనలు మారకుండా ప్రభుత్వాలు ఇస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని ఉన్నత విద్యను అభ్యసించడమే కాకుండా సమాజంలో మంచి పౌరుడిగా మెలగాలని కోరారు. యువత ఖాళీ సమయంలో చెడు వ్యసనాలపై వైపు ఆలోచనలు మరలకుండా ఉండాలంటే వారికి నచ్చిన క్రీడలను ఎంచుకుని వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి

అశ్వాపురం,అక్టోబర్29,(ప్రభాతవార్త)



విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు,పాఠశాలకు,గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని ప్రవాసభారతీయులు బత్తుల నరేష్‌కుమార్, రాము కోరారు.మంగళవారం ఉదయం వారు మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల ఎస్ఎంసి సభ్యులతో వర్చువల్‌గా మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నామని, ప్రభుత్వ పాఠశాలలోనే తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులుంటారని,వారి బోధనను ఏకాగ్రతతో అర్థం చేసుకుంటే సునాయాసంగా పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించి,జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.

**పాఠశాల అధ్యాపకుల కోరిక మేరకు :** పాఠశాల అధ్యాపకులు ప్రవాస భారతీయులకు పాఠశాల స్థితిగతులు,మౌలిక వసతులు,విద్యార్థులకు కావాల్సిన దుస్తులు,ఫర్నీచర్ గురించి వివరించగా,స్పందించిన నరేష్‌కుమార్,రాము అధ్యాపకులకు కావాల్సిన లక్ష రూపాయల విలువైన టేబుల్స్,కుర్చీలు వర్చువల్‌గా పాఠశాలకు అందజేశారు.అంతేకాక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 200మంది విద్యార్థులకు వారంలోగా మరో లక్ష రూపాయలతో యూనిఫామ్,ష్యూస్ అందజేస్తామని హామీ ఇచ్చారు.వర్చువల్‌గా హాజరైన ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీవరప్రసాద్,10వ తరగతి విద్యార్థులు,అధ్యాపకులు,ఎస్ఎంసి సభ్యులు ప్రవాస భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలకు భద్రాద్రి వాసుల ఔదార్యం

అశ్వాపురం,అక్టోబర్29,(ప్రభాతవార్త)

భద్రాచలం వాస్తవ్యులు గిరిప్రసాద్,ఆకుల సత్తిబాబు,వెంకట్,రమేష్ గౌడ్,రాజు,చారుగుండ్ల గిరి మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకుల,విద్యార్థుల కోరికమేరకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్‌కు వాటర్ డిస్పెన్సరీని అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు,ఎస్ఎంసి కో ఆప్షన్ సభ్యులు కమటం వెంకన్న దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,వాటర్ డిస్పెన్సరీని డైనింగ్ హాల్‌లో అమర్చి విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.అనంతరం దాతలంతా డైనింగ్ హాల్ ముందు మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.



# పంటలకు ప్రభుత్వమే మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేయాలి

**అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం**

పినపాక, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం కనీస మద్దతు ధరలు ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) అనుబంధ అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం మణుగూరు డివిజన్ కార్యదర్శి చెట్టుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం సంఘం ప్రతినిధి బృందం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రకృతి సహకరిస్తుందని నిపుణులు ప్రకటించినప్పటికీ అనుకోకుండా ఎదురయ్యే వాతావరణ మార్పుల పరిస్థితుల్లో అతివృష్టి, అనావృష్టిలతోనే కాకుండా చీడపీడలతో పంటలు దెబ్బ తిన్నాయన్నారు. పంటలను రక్షించుకునే క్రమంలో రైతులు పెట్టుబడిగా పత్తి పంటకి ఎకరాకు 40 నుంచి 60వేల వరకు అందెవిధంగా వరికి ఎకరాకు 30 వేల వరకు పెట్టుబడి పెట్టి ఉన్నారన్నారు. ప్రస్తుతం 33 శాతం నష్టం జరిగితేనే నష్టపరిహారం ఇస్తాన్న ప్రభుత్వం 50శాతం జరిగినా పట్టించుకున్న దాఖలాల్లేవన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పండిన సగం పంటలకైనా ప్రభుత్వం సకాలంలో మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చర్యలు చేపట్టాలన్నారు. మార్కెట్‌లో దళారుల దోపిడీ నుంచి రైతులను కాపాడాలని, అకాల వర్షాలకు తడవకుండా టార్పాలిన్ సరఫరా చేయాలని, రబీ, ఖరీఫ్‌కు కలిసి రూ.15వేలు రైతు ఖాతాలో జమ చేయాలని, దొడ్డ, సన్నరకం ధాన్యంతో అన్ని పంటలకు రూ 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు కొమరం రవి, వీరానారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## డిఏ విడుదలపై ప్రభుత్వం పునః పరిశీలన చేయాలి

**యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టిఎస్ రామారావు**

పినపాక, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ఐదు డిఎల బకాయిలు ఉన్న నేపథ్యంలో కేవలం ఒక డిఎకు మాత్రమే కేబినెట్ ఆమోదించడం సరికాదని, ఉద్యోగస్తులకు ఇచ్చిన మాట ప్రకారం డిఎల విడుదలపై ప్రభుత్వం పున: పరిశీలన జరపాలని టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రామారావు కోరారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు ప్రభుత్వం ఐదు డిఎలు బకాయి ఉండగా కేవలం ఒక డిఎక మాత్రమే అనుమతి ఇవ్వడం ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. రోజు రోజుకు ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులు ఆయా సంఘం నాయకులను తమ గోడును వెల్లబుచ్చుకుని డిఎల మంజూరుకు నిలదీస్తున్నారన్నారు ఎన్నికల హామీలో భాగంగా ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు బకాయి ఉన్న మొత్తం డిఎలు చెల్లిస్తామని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం మళ్లీ పునర్దరిస్తామని, జిఓ నెంబ 317 బాధితులకు తగిన న్యాయం చేస్తామని చెప్పి మాట దాటవేయడం ఎంతవరకు న్యాయమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాలిసిన డిఎలను తక్షణమే మంజూరు చేయాలని కోరారు.

## అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్

గణపురం, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)




గణపురం పోలీసు స్టేషన్లలో అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం గణపురం పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పోలీసుల అమవీరుల స్పూర్తితో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని వారిని గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ నిర్వహించి ఆయుధాల వినియోగం చట్టాలపై అవగాహన కల్పించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఈఈ నిర్లక్ష్యం వల్ల జీపి సిబ్బందికి వేతనాలు రావడం లేదు..!

**-5 గ్రామ పంచాయతీల జీపి సిబ్బంది వేడుకోలు..**

మహాముత్తారం, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)

మహాముత్తారం మండలం పరిధిలోని పెగడపల్లి, రేగుల గూడెం, ప్రేమ్ నగర్, సింగారం స్తంభంపల్లి(పీకే) గ్రామపంచాతీలకు పిఆర్ఏఈ ఎం.రమేష్ బాబు స్పెషల్ ఆఫీసర్‌గా ఉండేవారని వారు 30.09.2024 రిటైర్మెంట్ అయ్యారని తెలిపారని పేర్కొన్నారు. వారి స్థానంలో (ఏఈఈ ఐఅండ్‌సి) స్పెషల్ ఆఫీసర్‌గా డి.శ్రవణ్ కుమార్ నియమితులయ్యారు. వారు ఇప్పటివరకు మండల ఆఫీసుకు గాని, గ్రామపంచాయతీలకు గాని హాజరు కాకుండా, స్పేస్ మ్యాన్ చేంజ్ చేయకుండా కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. వారి నిర్లక్ష్యం వలన ఈ 5గ్రామపంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ సిబ్బంది తమకు జీతాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని, ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ స్పందించి తమకు వెంటనే వేతనాలు చెల్లించే విధంగా చూడాలని కోరుతున్నారు.

## రేగొండ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్

రేగొండ, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)



అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీసు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సందీప్ కుమార్ పాఠశాల విద్యార్థులకు, చిన్నారులకు ఆయుధాలపై పలు విషయాలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్ విధులు, పోలీస్‌ల బాధ్యతలు, డయల్ 100, ఆయుధాల వాడకం వంటి తదితర అంశాలను వివరించారు. ఆయుధాలు ఏకే 47 గన్, మెటల్ డిటెక్టర్ ఎలా వాడుతారో తెలిపారు. కార్యక్రమంలో రెండవ ఎస్సై ఈశ్వరయ్య, ఏఎస్ఐ ప్రభాకర్, పోలీస్ సిబ్బంది తాళ్లపల్లి లింగమూర్తి, ప్రవీణ్, శ్రీశైలం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యం త్రాగి ఆటో నడిపిన ఆటో డ్రైవర్‌కి 2 రోజులు జైల్ శిక్ష

కాటారం, అక్టోబర్ 29, (ప్రభాతవార్త)

సోమవారం మద్యం త్రాగి ఆటో డ్రైవింగ్ చేస్తున్న మహాముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన కాపుల రాజును డ్రంక్ అండ్ డ్రైవ్ చేయగా చెక్ చేసి మంగళవారం కోర్టులో ప్రవేశపెట్టగా జేఎఫ్ సీఎం భూపాలపల్లి రెండు రోజులు జైల్ శిక్ష విధించడం జరిగిందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. కాపున వాహనదారులు ఎవరు మద్యం త్రాగి వాహనం నడపరాదని హెచ్చరించినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

## రుచికరమైన ఆహారం అందజేయాలి
## ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంటిన్
## ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా విద్య, వైద్యంపైనే దృష్టి పెట్టిందని ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాంటిన్ ఏర్పాటు చేసిన క్యాంటిన్‌లో రుచికరమైన ఆహారం అందజేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శ్రీశక్తి క్యాంటిన్ ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వయం శక్తితో ఎదగడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం వ్యాపారం చేసుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని అందులో భాగంగానే క్యాంటిన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యాంటిన్‌లో రుచికరమైన ఆహారం అందజేసి మీ కృషి ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలిచేలా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సునిల్, తహసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీఎం అహ్మదుల్లా, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### పీహెచ్‌సీ సందర్శించిన ఎమ్మెల్యే పాయం...

మణుగూరు పీహెచ్‌సీని మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో అన్ని రికార్డులు పరిశీలించి పార్మసిస్టు విధుల నిర్లక్ష్యం పట్ల మండిపడ్డారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ శివకుమార్‌కు సూచించారు. ఆసుపత్రి ఆవరణంలో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీలకు చేపపిల్లల పంపిణీ



*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :*

మణుగూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు 28 మత్స్య సొసైటీలకు చేపపిల్లలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, 100 శాతం రాయితీపై చేపపిల్లలను అందజేస్తుందన్నారు. మణుగూరు మండలంలో 1,62,750 చేపపిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తొలుత ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం అహ్మదుల్లా, మత్స్యశాఖ అధికారులు, సొసైటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళ శక్తి కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభం...

మణుగూరు మండల కేంద్రంలోని శ్రీశక్తి భవన్ నందు మంగళవారం మహిళ శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్నిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం 14 మహిళ సంఘాలకు 1కోటి53లక్షల 50వేలు రూపాయల నగదు చెక్కు అందజేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతోపాటు గ్యాస్ సబ్సీడీ అందజేయడంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక పథకాలు ప్రభుత్వం మహిళలకు అందజేస్తుందని తెలిపారు.

### 30న జిల్లా స్థాయి పాఠశాల కబడ్డీ క్రీడా పోటీలు

*హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త*

పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ పాఠశాల ఆవరణలో అక్టోబర్ 30న పాఠశాల బాల,బాలికల అండర్ 14, అండర్ 17 విభాగాల కబడ్డీ పోటీలు నిర్వ హిస్తున్నట్లు క్రీడా పోటీల సెక్రటరీ దేవిశెట్టి రవి తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాలకు చెందిన విద్యార్థి నీ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి
## ఐటీడీఏ పీవో బీ రాహుల్



*ఇల్లెందు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:*

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ అన్నారు. ఇల్లందు మండలంలో మంగళవారం ఆయన పర్యటించి,మోట్లగూడెం గ్రామంలో నెలకొల్పిన ఫ్లయాష్ బ్రిక్స్ మేకింగ్ యూనిట్‌ను పరిశీలించి మాట్లాడారు..25లక్షల కాస్ట్‌తో సూరప్ప ఫ్లయాష్ బ్రిక్స్ మేకింగ్ యూనిట్ తయారు చేసిన బ్రిక్స్‌ను విరివిరిగా మార్కెట్‌లో ధరలకంటే సరసమైన ధరలకు అమ్మకాలను చేసి లబ్ది పొందాలని సూచించారు. ఇక్కడ ఇటుక తయారీని నియోజవర్గం మొత్తం బాగా ప్రచారం నిర్వహించుకోవాలని తెలిపారు.నిరుద్యోగులైన గిరిజన యువతులు చిన్నతరహా పరిశ్రమలు స్థాపించుకోని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. అన్ని గ్రామాల్లో కొనుగోలు చేసే విధంగా చూడాలని అన్నారు. గ్రామాల్లోని చిన్న తరహా పరిశ్రమను వృద్ధిలకి తిసుకోచ్చి లాభాల బాటలో నడిచేలా చూడాలని మహళలకు సూచించారు. ఈ కార్యాక్రమంలో జేడీఎం హరికృష్ణ, ఐకేపీ ఎపీఎం దుర్గారావు, రాధమ్మ పాల్గొన్నారు.

### ఆయుర్వేదిక వైద్య విధానంపై అవగాహన

*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 29:*




టేకులపల్లి మండలంలోని బద్దుతండా గ్రామంలోని ఏకలవ్య పాఠశాలలో మంగళవారం ఆయుర్వేదిక వైద్య విధాన ప్రాశస్తం గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సులానగర్ పీహెచ్‌సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయూష్ విభాగం వైద్యాధికారి డాక్టర్ విజయశ్రీ విద్యార్థులకుఆయుర్వేదిక వైద్య విధానంపై అవగాహన కల్పించారు. ప్రపంచంలో మొట్టమొదటిగా ఆయుర్వేదికన్ని ప్రాచీన వైద్య విదానాన్ని అందించిన వ్యక్తి దివ్య వైద్యుడు ధన్వంతరి జయంతి సందర్భంగా అక్టోబర్ 29న జాతీయ ఆయుర్వేదిక దినోత్సవంగా జరుగుకుంటామని తెలిపారు. ఆయుర్వేదిక వైద్య విధానం భారతీయుల అమూల్యమైన సోత్తు అని, భారతీయ సాంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం , పంచకర్మ, మోగా ,ధ్యానం, మసాజ్ అక్కుపంచర్ వాటిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు. ఈ వైద్య విధానాన్ని అవలంబించిన చక్కటి ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిశాంత్, కృష్ణవా, ఫార్మసిస్ట్, రజిత, స్వప్న, విజయ, భవాని, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసి హత్య చేసిన
## దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త, అక్టోబర్ 29:*

కలకత్తాలో ఆర్ జీ కార్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ అభయపై అత్యాచారం చేసిన దుర్మర్గులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి అన్నారు. మంగళవారం ఇల్లందులోని జేకే సివిల్ కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.... మహిళలు ఉన్నత విద్యకోసం నగరాలకు వెళ్తున్న పరిస్థితి లేకుండా పోయిందని, దుర్మార్గులు భయనక వాతవరణం సృష్టిస్తున్నారని అన్నారు. జూనియర్ అభయ డాక్టర్ పై ఘటనకు బాద్యులైన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. కేంద్రం ప్రభుత్వం ఉన్న కొందరి అండదండలు ఇలాంటి వారి అందుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ కమీటి అధ్యక్షులు మోహన్‌రావు, నాయకుల రామిశెట్టి నరసింహారావు, పల్లి సుధాకర్ పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### స్వశక్తితో కుటీర పరిశ్రమలు నెలకొల్పుకోవాలి
### శానిటరీ నాప్కిన్ యూనిట్ పరిశీలించన ఐటీడీఏ పీవో



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 29:*

పై చదువులు చదివి ఉద్యోగల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో పరిశ్రమలను నెలకొల్పుకోవాలని, వారి కుంటుంబాన్ని పోషించడమే కాక పదిమందికి ఉపాధి కల్పించచడం సంతోషకరమని భద్రాచలం ఐటీడీఏ పీవో బీ రాహుల్ అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బీ రాహుల్ మంగళవారం పర్యటించి, బోడు గ్రామంలో సఖీ నాప్కిన్ యూనిట్ పరిశీలించారు. గిరిజన ఆరుగురు యువతులు తొమ్మిది లక్షల 90వేల సబ్సిడీతో 16 లక్షల ఖర్చుతో చెపట్టిన నాప్కిన్ యూనిట్ ను పరిశీలించి యువతులతో వివరాలను పీవో తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను లబ్ధి పొంది జీవనాధారం పెంపోందిచుకోవాలన్నారు. 16లక్షల వ్యయంతో శానిటరీ నాప్కిన్ యూనిట్ ఏర్పాటుకు 16లక్షల యూనిట్ యూనిట్ కాస్ట్ కాగా 9లక్షల 90వేలు సబ్సీడీ లక్ష 65వేలు బెనిఫిషర్ కంట్రిబ్యూటర్ , బ్యాంక్ రుణము 4లక్షల 95వేలులో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని మహిళలు పీవోకి తెలిపారు. నిరుద్యోగులైన గిరిజన యువతులు చిన్నతరహా పరిశ్రమలు స్థాపించుకోని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఇక్కడ తయారీ చేస్తున్న నాప్కిలను గ్రామాల్లోని సమావేశాలలో మండల సమైఖ్య సమావేశలలో తప్పనిసరిగా మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు.అన్ని గ్రామాల్లో కొనుగోలు చేసే విధంగా చూడాలని అన్నారు. గ్రామాల్లోని కిరాణాషాప్‌లలో సరఫరా చేసి మహిళలు మాత్రం ప్రత్యేక శ్రద్ద తీసుకోని చిన్న తరహా పరిశ్రమను వృద్ధిలకి తిసుకోచ్చి లాభాల బాటలో నడిచేలా చూడాలని మహళలకు సూచించారు.

### ప్రభుత్వ భవనాలు ఉపయోగించాలి



*ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 29:*

ఇల్లందులోని ఐటీడీఏ ద్వారా గిరిజనుల సౌకర్యార్థం నిర్మించిన ప్రభుత్వ భవనాలు వృధాగా కాకుండా ప్రభుత్వ కార్యాక్రమాలు, వివాహది శుభాకార్యాలకు, సభలు సమావేశాలకు ఉపయోగించుకునేలా చేయాలని ఐటీడీఏ పీవో బీ రాహుల్ అన్నారు. ఇల్లందులోని వైటీసీ, గిరిజన భవనము ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... వినియోగం లేనందున భవనాలు పాడైపోతాయని, అలాగే వాటిని వినియోగంలోనికి తేవాలని, చిన్న చిన్న మరమ్మత్తులు ఉంటే చేయాలని అన్నారు.వ వైటీసీ శిక్షణ, ప్రభుత్వనిక సంభందించిన సమావేశలు నిర్వహించేలా చూడాలని సూచించారు.భవనాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వీటిపై ప్రత్యేక శ్రద్ద వాహించాలిన ఏటీడీవో రాధమ్మకు సూచించారు. ఈ కార్యమ్రంలో జేడీఎం హరికృష్ణ, దర్గారావు, పీఎంవో పాల్గొన్నారు.

# కందికొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్

**కురవి,అక్టోబర్29,ప్రభాతవార్త:** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కందికొండ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలన్నారు. వారి వెంట మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, మాజీ జెడ్పిటిసి బండి వెంకట్‌రెడ్డి, కొర్ని రవీందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, నారాయణ రాజేందర్ కుమార్,



బాదె వీరభద్రం, ఆనందం, వీరభద్ర, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఉపాద్యాయ సమస్యల పరిష్కారమే టిఎస్ యుటిఎఫ్ లక్ష్యం

**కురవి,అక్టోబర్29,ప్రభాతవార్త:**



ఉపాద్యాయ సమస్యల పరిష్కారమే టిఎస్ యుటిఎఫ్ సంఘం ప్రధాన లక్ష్యం అని జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు. మంగళవారం మండలంలోని నూతన ఉపాద్యాయులను కలసి సంఘం సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలుగా భావించి యుటిఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉపాద్యాయులకు పెనుశాపంగా మారిన సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి మంజుల, మండల ఆడిట్ కమిటి కన్వీనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓలను విధుల నుండి తొలగించడం సరికాదు

**మరిపెడ,అక్టోబర్29,ప్రభాతవార్త:**



మండల వ్యవసాయ విస్తరణ అధికారులను డిజిటల్ క్రాఫ్ సర్వేను బైకాట్ చేసినందున విధుల నుండి తొలగించడం సరికాదని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అన్నారు. మంగళవారం మండలంలోని గిరిపురం రైతు నేస్తం ప్రొగ్రాంలో వారు నల్లబ్యాడ్జిలు ధరించి నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఈవోలకు క్షేత్రస్థాయి సమస్యలపై భరోసా కల్పించాలని కోరారు. ఎఈవోలు పనిభారంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏఈవోలపై కక్ష వేదింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సమస్యల సాధన కొరకు హడహక్ కమిటీ ఉన్నతాధికారులతో చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సైదమ్మ, సి.హెచ్ శ్వేత, శృతి, స్రవంతి, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్లమెంట్ కన్వీనర్‌గా కొండపల్లి రాంచంద్రారావు

**మహబూబాబాద్,అక్టోబర్29,ప్రభాతవార్త:** తెలంగాణ తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్‌గా మూడవ సారి కొండపల్లి రాంచంద్రారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ అధికారి ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండుసార్లు టిడిపి పార్టీమెంట్ కన్వీనర్‌గా విశిష్ట సేవలు అందించారని ఆ సేవలను గుర్తించి పార్టీ అధినాయకత్వం మరోసారి అవకాశం కల్పించిందని తెలిపారు.



## వేం నరేందర్‌రెడ్డి ని కలసిన దైద వెంకన్న

**మహబూబాబాద్,అక్టోబర్29,ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న మంగళవారం కలువగా దైద వెంకన్నను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ గత 32సంవత్సరాలుగా వివిధ రంగాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశానని, 16సంవత్సరాల నుండి మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తున్నానన్నారు. 2015లో తెలంగాణ జీవవైవిద్య కమిటీ సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి మొక్కలునాటి వాటి ఉపయోగాలను ప్రజలకు తెలియజెప్పినట్లు తెలిపారు. ఫోన్ కొట్టు మొక్కలు పట్టు, రాఖి కట్టు మొక్కలు పట్టు అనేక కార్యక్రమాలు చేపట్టి 16లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు, డిఎస్పీలతో కలసి మొక్కలు నాటడం జరిగిందన్నారు. నేను చేసిన కార్యక్రమాలకు గాను డిఎఫ్‌వో కృష్ణగౌడ్ కృషితో 2018లో మంత్రి చందులాల్ చేతుల మీదుగా హరితమిత్ర అవార్డు అందుకున్నట్లు తెలిపారు. గతంలో గవర్నర్ రంగరాజన్ చేతుల మీదుగా రాష్ట్ర జీవవైవిద్య కమిటీ సభ్యునిగా ఉత్తమ అవార్డు అందుకున్నట్లు తెలిపారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రాబోయ భావితరాలకు నా జీవితాన్ని అంకితం చేస్తూ గత ఐదు సంవత్సరాలుగా దాతల సహకారంతో మొక్కలు నాటానన్నారు. నాకు ముగ్గురు పిల్లలు ఉన్నారని వారిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ జీవనం సాగిస్తున్నానని నేను చేసిన సేవలను గుర్తించి నాకు జీవనాదారం కోసం ప్రభుత్వ పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.



## భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బత్తుల కృష్ణ

**మహబూబాబాద్,అక్టోబర్29,ప్రభాతవార్త:** మున్సిపాలిటి పరిధిలోని 14వ వార్డుల పరిధిలో ఇటీవల మృతిచెందిన దాసరోజు కనకభద్రమ్మ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బత్తుల కృష్ణయాదవ్ మంగళవారం పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 50కేజీల బియ్యం అందించి భరోసా కల్పించారు. ఆయన వెంట బత్తుల మల్లేశం, వీరంటి రాము, రేఖ రమేష్, గంద్రకోటి కుమార్, బత్తుల కిరణ్, సంపంగి రవి, జిలుగుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## క్యూబాపై అమెరికా నిరంకుశ వైఖరిని ఖండించాలి



**దమ్మపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** క్యూబాపై అగ్రరాజ్యం అమెరికా సాగిస్తున్న సామ్రాజ్యవాద నిరంకుశ నిర్బంధాన్ని మేధావులు, ప్రజాతంత్రవాదులు ఖండించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. మంగళవారం మండలంలోని మందలపల్లి సిఐటియు కార్యాలయంలో క్యూబాపై అమెరికా సాగిస్తున్న వైఖరికి నిరసనగా ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా విధించిన వాణిజ్య ఆర్థిక దగ భంధాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. అమెరికా తన మాట వినని తన చెప్పు చేతలలో లేని క్యూబాపై తప్పుడు అభియోగాలు సృష్టించి గత 63ఏళ్ళుగా ఆర్థిక దిగ్భంధనం కొనసాగిస్తుందన్నారు. దీంతో వ్యవసాయ ఆర్థిక వైద్య రంగాలపై తీవ్ర ప్రభావం పడి నిత్యావసరాలు కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ అంశంలో క్యూబా ప్రజలకు అండగా నిలబడదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఈశ్వరమ్మ, మంగ, వెంకటమ్మ, కాంతమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించిన రెవెన్యూ, పీఆర్ అధికారులు



**మధిరరూరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో పంచాయతీరాజ్ రోడ్డుకు రెండువైపులా అక్రమంగా నిర్మించిన కట్టడాలను మంగళవారం రెవెన్యూ, పీఆర్ అధికారుల ఆధ్వర్యంలో తొలగించారు. గ్రామంలో రహదారి పక్కన కొన్నేళ్ల క్రితం నిర్మించిన అక్రమ కట్టడాల వల్ల కొంత రోడ్డు ఆక్రమణకు గురైంది. దీంతో అధికారులు ఈ అక్రమ కట్టడాలను ఎక్స్‌కవేటర్‌తో తొలగింపజేశారు.

## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన గోపాల్‌రెడ్డి



**కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ పార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, కామేపల్లి సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, యువజన కాంగ్రెస్ నాయకులు దొడ్డ వేణు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించాలి



కారేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :
అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ప్రతినిధి బృందం సింగరేణి మండలం డిప్యూటీ తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తేజనాయక్ మాట్లాడుతూ.... కాలం రైతులకు సహకరిస్తుందని నిపుణులు ప్రకటించినప్పటికి గతి తప్పిన వాతావరణ మార్పులతో అతివృష్టి, అనావృష్టి, వరదలతో, చీడలతో పంటలు భాగా దెబ్బతిన్నాయన్నారు. పంటల రక్షణకు రైతులు పెట్టుబడులు పత్తికి ఎకరాకి 40 నుండి 60వేల వరకు వరికి ఎకరానికి రూ. 30వేల వరకు పెట్టుబడులు పెట్టి ఉన్నారన్నారు. ఇంత పెట్టుబడి పెట్టినా దిగుబడి సగమే వచేనచ పరిస్థితి నెలకొనడంతో 33శాతం పంట నష్టం జరిగితేనే పరిహారం ఇస్తానన్న ప్రభుత్వాలు 50శాతం నష్టపడ్డ సరిగా పట్టించుకున్న పరిస్థితి లేదన్నారు. ఇలాంటి పరిస్థితులలో పండిన పంటలనైనా ప్రభుత్వం తన సంస్థల ద్వారా సకాలంలో మద్దతు ధరలను కొనుగోలు చేయాలని కోరారు. పంటలన్నింటికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపధికన కనీసం మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని, వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని, తేమ పేరుతో పంటల ధరలు తగ్గించరాదన్నారు. ఆకాల వర్షాలకు తడిసిన పత్తి, వరి, మొక్కజొన్నలను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, పంట ఉత్పత్తులు తడవకుండా ఉచితంగా టార్ఫాలిన్లు సరఫరా చేయాలని, రబీ, ఖరీఫ్ కలిపి రూ. 15వేలు రైతు ఖాతాల్లో జమ చేయాలని, దొడ్డు, సన్నధాన్యంతో పాటు అన్ని పంటలకు రూ. 500ల9 బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 4 ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి అధిక సంఖ్యలో రైతులు కూలీలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు రావుల నాగేశ్వరరావు, వడ్డే వెంకటేశ్వర్లు, పఉలకాని సత్తిరెడ్డి, బాలు నాయక్, ధరావత్ సక్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలపై బకాయిల భారం

**22నెలలుగా బిల్లుల కోసం సర్పంచుల నిరీక్షణ**
**నిర్మాణాలు పూర్తి అయిన విడుదల కాని నిధులు**
**విద్యుత్ సౌకర్యం లేని బజ్జతండా గ్రామ పంచాయితీ**
**ఆర్థిక భారంతో సతమతమవుతున్న మాజీ సర్పంచులు**

కారేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :
పల్లెల్లో సకల సౌకర్యాలు కల్పించి ప్రగతిబాటలో నడిపిస్తూ పట్టణాలకు వలసలు ఆరికట్టాలని అప్పటి తెలంగాణ ప్రభుత్వం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టింది. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు,పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాల ఏర్పాటుతో పాటు పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు నిర్మించి పల్లెలు పట్టణ శోభను సంతరించుకునేలా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. మొదటి, రెండు విడతల పల్లె ప్రగతి కార్యక్రమం ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా సాగిపోయినా 3,4వ విడతలకు వచ్చేసరికి నిధుల సమస్య ప్రతిబంధకంగా మారింది. ప్రభుత్వం నిధులు విడుదల చేసినా ఫ్రీజింగ్ విధించడంతో పనులు చేపట్టిన సర్పంచులకు, కాంట్రాక్టర్లకు బిల్లులు అందక ఆస్తులు అమ్ముకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. పనులు పూర్తి చేసి కొందరఉ అప్పుల బాధతో అలల్లాడుతుంటే నిధులు లేక పెట్టిన డబ్బు చేతికి రాక అర్ధాంతరంగా పనులు నిలిపివేసినవారు మరికొందరున్నారు. పల్లె ప్రగతి పనులు పూర్తి చేయాలంటూ ఆనాడు జిల్లా కలెక్టర్ ఒత్తిడి పెరిగిపోవడంతో పనులు పూర్తి చేసి సర్పంచులు దిక్కుతోచని స్థితిలోపడిపోయారు. నేడు నూతన ప్రభుత్వం పూర్తి చేసిన పనులకు నిధులు విడుదల చేసారని వెయ్యి కళ్ళతో మాజీ సర్పంచులు వీక్షిస్తున్నారు. నూతన పంచాయితీ కార్యాలయాల నిర్మాణం



చేపట్టాలని అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు అప్పులు తీసుకొచ్చి నిర్మాణాలు పూర్తి చేసిన పంచాయితీ కార్యాలయాలపై బకాయిల భారం అధికం కావడంతో నిర్మాణాలు పూర్తి చేసిన సర్పంచులకు నేడు పెనుభారంగా మారింది. నిర్మాణాలు కొంత మేర పూర్తి చేసిన మాజీ సర్పంచులు కాంట్రాక్టర్లుకు ప్రభుత్వం నిదులు విడుదల చేయకపోవడంతో పలువురు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు. ఏడాదిగా బిల్లుల కోసం నిరీక్షిస్తున్న నేటికి విడుదల కాకపోవటంతో దిక్కుతోచని స్థితిలో సర్పంచులు కొట్టుమిట్టాడుతున్నారు. సింగరేణి మండలంలో 16పంచాయితీ కార్యాలయాలు నిర్మాణాలు చేపట్టగా బజ్జతండా పాత కమలాపురం గ్రామ పంచాయితీలు నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంబోత్సవాలు నిర్వహించారు. బజ్జతండా పంచాయితీలు మంజూరు చేసిన రూ. 20లక్షలు కథనంగా మరో రూ. 2లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి అయ్యింది. కానీ విద్యుత్ సరఫరా ఇవ్వాలంటే అధనంగా డీడీ చెల్లించాల్సి ఉన్న పంచాయితీలో నిధులు లేకపోవడం ప్రరధాన సమస్యగా మారింది. ప్రస్తుతం గ్రామ పంచాయితీ భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైట్లు, ఫ్యాన్లు




అలంకారప్రాయాలుగా మారాయి. విద్యుత్ శాఖ చొరవ తీసుకొని విద్యుత్ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే విధంగా కాంఫౌండ్ వాల్ లేకపోవడం కార్యాలయం ఆవరణలో నాటిన చెట్లకు రక్షణ కరువైంది. 2023 డిసెంబర్‌లో బజ్జతండా గ్రామ పంచాయితీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకొని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌తో ప్రారంభించారు. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి బిల్లు కూడా రాలేదని, ఈ విషయంపై ఆఫీసర్లను అడిగితే ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సి ఉందని చెబుతున్నారని మాజీ సర్పంచ్ బానోత్ సంధ్యారాందాస్ వాపోయారు. నిర్మాణాల దశలో ఉన్న కార్యాలయాలకు అయితే ఇప్పటివరకు గుట్ట కింద గుంపు గ్రామ పంచాయితీ కార్యాలయ నిర్మాణ పనులకు రూ. 16లక్షలకు పైగా అప్పు చేసినా ప్రభుత్వం రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో అప్పులు తెచ్చి పనులు చేశామని, వాటిని వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్ ఎట్టి రజని, రామారావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయితీ కార్యాలయాల నిర్మాణపు పెండింగ్ బిల్లులు విడుదల అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం తగదు

కామేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో ఎంతమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని డీఆర్డీఏ అడిషనల్ పీడీ డి.శిరీష అన్నారు.అవినీతి,అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.కామేపల్లి రైతు వేదిక ప్రాంగణంలో 15వ,విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికను మంగళవారం ఎంపిడివో జి.రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు.కామేపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో ఏప్రిల్ 1,2023 నుండి మార్చి 21,2024 జరిగిన రూ.5,63,42,641లు ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు.ఫీల్డ్ అసిస్టెంట్‌లు,టెక్నికల్ అసిస్టెంట్‌లు పనుల నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలని, పంచాయితీ కార్యదర్శులు అవగాహన అలవర్చుకోవాలని కోరారు.ఫారెస్ట్ ఆధ్వర్యంలో కొనసాగిన నర్సరీల నిర్వహణలో జరిగిన పనులపై డీఆర్పీలు తొలుత నివేదికలను చదివి వినిపించారు.అంశాల వారీగా అధికారులు వాటిని నమోదు చేసుకున్నారు.హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో కీలక పాత్రను పోషించాలని కోరారు.మండల వ్యాప్తంగా ఈజీఎస్, ఫారెస్ట్, పంచాయితీ రాజ్‌శాఖలకు రూ.లక్షా 39వేలు జరీమానా, రూ.10లక్షల 36వేల 271లు రీకవరీ చేయాలని ఆదేశించిన్నట్లు,ఒక ఫీల్డ్ అసిస్టెంట్,ముగ్గురు సీనియర్ మేట్లను తొలగించిన్నట్లు, పంచాయితీ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ చేసిన్నట్లు డీఆర్డీఏ అడిషనల్ పీడీ శిరీష విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈ సమావేశంలో విజిలెన్స్ అధికారి పవన్, అంబుడ్స్ మేన్ రమేష్,ఏపిడి వెంకటపతిరాజు,క్వాలిటీ కంట్రోల్ అధికారి వీరయ్య,ఎంపీడీవో జి.రవీందర్, ఎస్‌టీఎం నరేందర్, ఎస్ఆర్‌పి సాంబశివచారి, ఈజీఎస్ ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామల వెంకటేశ్వర్లు, డీఆర్పీలు, ఈజీఎస్ టీఏలు,భాస్కర్,బావ్‌సింగ్,సుప్రియ, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ర్ట్రాషస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన మోడల్ విద్యార్థులు



కారేపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :
మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఇలియాట్ ప్రేమ్ కుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాల ప్రాంగణంలో సోమవారం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహాబూబ్‌నగర్‌లో జరిగిన కబడ్డీ క్రీడలలో ప్రేమ్‌కుమార్, సోనియా హైదరాబాదులో జరిగిన నైట్ బాల్ క్రీడా పోటీల్లో నిక్షిత, దీపిక, ఇతర క్రీడల్లో చరణ్, రాకేష్, యామిని, అభిలాష్, కుమార్, సాయి, త్రిశలు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

# పసుమర్తి చంద్రరావును సన్మానించిన సుజాత అభిమాన సంఘం



వైరా, అక్టోబర్29,ప్రభాతవార్త:
ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కల్లూరు ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి చంద్రరావు స్వగృహం నందు కలిసి ఘనంగా సన్మానించి వైరా కాల్వ సుజాత అభిమాన సంఘ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నికకావడం చాలా సంతోషించదగిన పరిణామమని ఎవరు పోటీకి రాకపోవడం అంటే వారి యొక్క నాయకత్వాన్ని వారి యొక్క సమర్ధతను ప్రతిఒక్కరూ గౌరవించినట్లని అందరిని కలుపుకొని పోయే వ్యక్తి అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, గ్రంధి ప్రవీణ్, మిట్టపల్లి రాఘవరావు, అనుమోలు భాస్కర్‌రావు, తాడికొండ రాము, కొణతం రాజారావు, మైలవరపు శ్రీనివాసరావు, బండారు కృష్ణారావు, రాయల నాగేశ్వరరావు, మొరిశెట్టి జనార్ధన్‌రావు, గోండాల రవి, కల్లూరు మండల అధ్యక్షులు చలువాది నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ మధిర నుండి నెమలి మీదుగా ఖమ్మంకు బస్సు

వైరా, అక్టోబర్29,ప్రభాతవార్త:
విజయవాడ మధిర నుండి నెమలి మీదుగా ఖమ్మంకు బస్సు నడుపుతున్నామని మధిర డిపో మేనేజర్ డి.శంకర్‌రావు తెలిపారు. ఈ నెల30న బుధవారం విజయవాడలో ఉదయం 6గంటలకు బయల్దేరి మధిర మీదుగా మధిరలో ఉదయం 8గంటలకు బయల్దేరి పెనుగొలను, ఊటుకూరు మీదుగా నెమలికి ఉదయం 9గంటలకు చేరుకొని గరికపాడు, స్నానాల లక్ష్మీపురం, వైరా మీదుగా ఖమ్మంకు ఉదయం 10గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలోలో 10.15 గంటలకి ఖమ్మంలో బయల్దేరి అదే రూట్‌లో నెమలికి ఉదయం 11.15 గంటలకు ఊటురుకూరు మధ్యాహ్నం 12.15 గంటలకు మధిర చేరుకుంటుంది.

## అయ్యప్ప ఆయలంలో " ఏక నామోత్సవం "



సత్తుపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త):
సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా వేంచేసి ఉన్న ఏక శిలా పదు నిట్టంబడి నిర్మితమైన శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం 9వ వార్షికోత్సవం వేడుకల సందర్భంగా బోగి మోహన్‌రావు, పావణి దంపతులు వారి బృంధం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామివారి ఆలయంలో ఏక నామంతో 24 గంటలు పాటు ఆలపించారు. " స్వామి శరణం ... అయ్యప్ప శరణం .. హరిహర సుతనే శరణం అయ్యప్ప" అనే ఏక నామంతో 24 గంటల పాటు మండాలపాడు గ్రామానికి చెందిన బోగి మోహన్‌రావు, పావణి దంపతుల బృంధం నిర్వహించారు. అదే విధంగా హనుమాన్ చాలీసా పారాయణం, వత్తేపురపు వెంకట శ్రీనివాసరావు లచ్చన్నగూడెం గ్రామానికి రామన్నపాలెం బృంధం వారిచే 5 గంటల పాటు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ బృంధం వారికి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ద్రోణం రాజు మల్లిఖార్జున శర్మ, అధ్యక్ష, కార్యదర్శులు దోసపాటి అమరలింగేశ్వరరావు, బొంతు శ్రీనివాసరావు, వందనపు సత్యనారాయణ, భీమిశెట్టి శ్రీనివాసరావు, చింతలపాటి సత్యనారాయణ తదితర కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐబి ఇంజనీర్ పద్మారావుచే వారికి ఈ సందర్భంగా సన్మాణం చేయడం జరిగింది.

## సుందరీకరణ పేరుతో నిలువు దోపిడి
## డబ్బు పోయే శనిపట్టే
### తామర చెరువు అభివృద్ధి పేరుతో నిధులు స్వాహా





సత్తుపల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త):
సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని తామర చెరువు సుందరీకరణ పేరుతో కోట్లాది రూపాయాల నిధులు స్వాహా జరిగినట్లు ప్రజల నుండి పలు ఆరోపణలు వస్తున్నాయి. గత ప్రభుత్వ కాలంలో ప్రీడమ్ పార్కు అభివృద్ధి పేరుతో దాదాపు రూ. 3 కోట్ల రూపాయాలు ఆనాడు విడుదల చేయగా, గుత్తేదారు నాసిరకం పనులు చేసి కోట్లాది రూపాయల నిధులు స్వాహా చేశారని, ఈ సుందరీకరణ పేరుతో గుత్తేదారు నిర్మించిన ఈ పనులు చూస్తే డబ్బు పోయే శని పట్టే అన్న చందంగా ఈ చెరువు నిర్మాణ పనులు కనిపిస్తున్నాయని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. చెరువు పట్టణంలో ఉండటం వల్ల ప్రీడమ్ పార్కు పేరుతో దాదాపు 3 ఎకరాల ప్రదేశంలో స్వస్తిక్ ఆకారంలో టైల్స్‌ను అమర్చి ఆహ్లాదకర వాతవరణం ఉండటానికి గాను చుట్టూ మొక్కలు నాటారు. ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా లక్షలాది రూపాయలు పెట్టి నిర్మించినటువంటి ఈ టైల్స్ గుత్తేదారు. వాగుల్లోనుంచి తీసుకొచ్చిన నాసిరకం ఇసుక, సిమెంట్‌తో ఈ టైల్స్‌ను అమర్చడం మూలంగా అవి కాలు తగిలితే చాలు ఊడిపోయే విధంగా తూతూ మంత్రంగా నిర్మాణం చేపట్టారు. అదే విధంగా ఈమూడెకరాల్లో లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసి మొక్కలు నాటినప్పటికీ ఆ ప్రాంతంలో సరైన రక్షణ లేక పోవడం వల్ల పశువుల భారిన పడి మొక్కలు ఎండిపోయి ఎడారిగా కనిపిస్తుంది. చెరువు అభివృద్ధి పేరుతో కట్ట వెడల్పు చేయడం మరియు చెరువులు తూములు నిర్మించడం మరియు బతుకమ్మ ఘాట్‌ల పేరుతో చెరువులో మట్టి వెలికి తీయడానికి రూ. 3 కోట్లు ఖర్చుయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఇన్ని కోట్లు ఖర్చు చేశామని అదికారులు చెబుతున్నారే తప్ప చేసిన పని కి వారు చెప్పిన దానిలో 50 శాతం కూడా ఖర్చుయిన దాఖలాల్లేవని పనులు నిర్దారణ అవుతున్నాయని ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. చెరువు




సుందరీకణ పేరుతో గుత్తేదారు, ఇంజనీరింగ్ అధికారులు లక్షల్లో నిధులు స్వాహా చేశారని ఈ అభివృద్ధి పేరుతో జరిగిన నిధుల స్వాహాపై విజిలెన్స్ సిబి, సిఐడి మరియు క్వాలిటీ బృంధాలతో సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## యోగ థెరపిస్ట్ రామకృష్ణకు యోగ ఇన్‌స్ట్రక్టర్‌గా నియామకపత్రం




పెనుబల్లి, అక్టోబర్ 29, (ప్రభాతవార్త
మండల పరిధిలోని వియం. బంజర్‌కు చెందిన యోగ థెరపిస్ట్ చింతకింద రామకృష్ణకు ఆయుష్ డిపార్టమెంట్ తరవున పెనుబల్లి ఆయుష్ డిస్పెన్సరీకి యోగ ఇన్‌స్ట్రక్టర్‌గా మంగళవారం ఆరోగ్యశాఖా మంత్రి దామోదరం రాజనర్సింహ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా యోగా సాధనకు ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరు కూడాను యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని థెరపిస్ట్ రామకృష్ణ కోరారు.

## నల్లబ్యాడ్జిలతో ఏఈఓల నిరసన



తల్లాడ, అక్టోబర్ 29, (ప్రభాతవార్త
ఏఈఓల జేఏసి కమిటీ పిలుపులో భాగంగా తల్లాడ ఏఈఓలు మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విస్తరణాధికారులు డిజిటల్ క్రాఫ్ట్ సర్వే చేయడం లేదనే ఆరోపణతో 80 మంది ఏఈఓలను సస్పెండ్ చేయడం పట్ల సంఘం తీవ్రంగా ఖండిస్తుందని వాపోయారు. డిజిటల్ క్రాఫ్ట్ సర్వే సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామి ఇవ్వడం తప్ప కార్యచరణలోకి రావడం లేదని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకపోగా ఏఈఓలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని దీంతో రాష్ట్ర వ్యాప్తంగా నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని సస్పెండ్ అయిన ఏఈఓలను 80 మందిని తిరిగి విధుల్లోకి తీసుకునేంత వరకు నిరసన ఆగదని ఏఈఓలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శివకుమార్, నరేష్, మాధవి, త్రివేణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డికి ఘన సన్మానం



కామేపల్లి, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం పాతలింగాల గ్రామంలో అగ్రికల్చర్ పార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని మంగళవారం ఘనంగా సన్మానించారు.అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి సతీష్ ఆధ్వర్యంలో గోపాల్‌రెడ్డిని సన్మానించారు.ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.... పదవులు ముఖ్యంకాదు.... సిద్దాంతాలు,ప్రజలు, కాంగ్రెస్ పార్టీయే ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో పగిడిపల్లి నాగేశ్వరరావు, పగిడిపల్లి నాగరాజు, గుండ్ల ఆనంద్‌రావు, సంద్రు వెంకన్న, ముక్కాలం, నికేష్, లోకేష్,సుజన, రేణుకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.




### సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎఎంసి చైర్మన్



కల్లూరు, అక్టోబర్ 29, (ప్రభాతవార్త
కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం కల్లూరు ఎఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.
చెన్నూరు సొసైటీలో తహశీల్దార్....



కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు సొసైటిలో, ఎర్రబోయినపల్లి, చెన్నూరు గ్రామపంచాయితీలలో తహశీల్దార్ పులి సాంబశివుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు సొసైటి చైర్మన్ పాలెపు రామారావు, సీఈఓ దేవరపల్లి, మురళీకృష్ణ, కల్లూరు వ్యవసాయ అధికారిణి రూప, మంగపతి, సొసైటి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రయోదశి మహాశివరాత్రి సందర్భంగా నందీశ్వరుడికి పాలాభిషేకం





కల్లూరు, అక్టోబర్ 29, (ప్రభాతవార్త
కల్లూరులోని కాశ్మీర క్షేత్ర శివాలయంలో మంగళవారం త్రయోదశి మహాశివరాత్రి సందర్భంగా నందీశ్వరుడికి పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువత భక్తి శ్రద్ధలు అలవరచుకోవాలి

పెద్దపూర, అక్టోబర్ 29 (ప్రభాతవార్త):
యువత భక్తి శ్రద్ధలు అలవర్చుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తలూరు గ్రామంలో సిద్దార్థరెడ్డి ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో మధ్యాహ్నం అయ్యప్ప స్వాములతో కలిసి బిక్షలో పాల్గొన్నారు.

## విధులకు గైర్హాజరైతే కఠిన చర్యలు
## ఏరియా గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :**

విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు తప్పవని మణుగూరు ఏరియా ఇంచార్జి జీఎం కె.లక్ష్మీపతిగౌడ్ అన్నారు. ఆయన మంగళవారం ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏరియాలోని అన్ని గనుల , డిపార్టుమెంటుల్లో గైర్హాజరు ఉద్యోగులకు నిర్వహించిన కౌన్సిలింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఏరియాలో 90 మందిని ఉద్యోగులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్‌కు ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కౌన్సింగ్‌కు 39 మంది ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారని వారు విధులకు రాకపోవడానికి గల కారణాలు అడిగి తెలసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ డ్యూటీలకు సక్రమంగా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, డీజీఎం(ఐఈడీ) కె.వెంట్రావ్, డాక్టర్ శేషగిరిరావు, డీవైపీఎం పీబీ అవినాష్, పర్సనల్ ఆఫీసర్లు వి.రామేశ్వర్‌రావు, ఓంకార్‌బాపు, పి.లక్ష్మన్‌రావు, ఎన్‌వీ రావు, హరినాథ్ రుషీ, దిలీప్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో నిఘా వారోత్సవాలు



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :**

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో నిఘా అవగాహన వారోత్స వాలు 28 నుండి వచ్చే నెల 3 వరకు నిర్వహిస్తామనిసీఈ బి.బిచ్చ న్న తెలిపారు. మంగళవారం ప్లాంట్ నందు అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ డీఎస్పీ రమేష్, ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతి, ఎస్‌ఈలు రమణమూర్తి, రమే ష్, పార్వతి, శ్రీనివాసరావు, డీఈలుఆనంద్‌ప్రసాద్, మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్య శిబిరం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :**

మణుగూరు మండల కేంద్రంలోని టీజీటీడబ్ల్యూయుఆర్‌జెసీ(గర్ల్స్) కళాశాల నందు మంగళవారం జాతీయ ఆయుర్వే దినోత్సవం సందర్భంగా ఉచిత ఆయుర్వేద శిబిరం డాక్టర్ బి.పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వే ఔనత్యాన్ని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.రాణి, అశ్వాపురం ఆయుర్వేద వైద్యశాల అధికారి డాక్టర్ జి.అరుణ, ప్రోగ్రాం ఇంచార్జి డాక్టర్ పి.మహేష్‌గౌడ్, జి.వీరయ్య, బి.విజయ్‌కుమార్, రాధిక పాల్గొన్నారు.

## ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు స్వీట్లు పంపిణీ



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 29 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మురళీ మ్యాన్ పవర్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ప్రైవేటు సెక్యూరిటీగార్డులకు స్వీట్ ప్యాకెట్లు అందజేశారు. దీపావళీ సందర్భంగా సెక్యూరిటీ గార్డులకు స్వీట్ ప్యాకెట్లు అందజేసిన ఏజెన్సీ వారికి టీయూసీఐ అనుబంధ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి.సంజీవరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జంపయ్య, సతీష్‌బాబు, రాంఅవుతార్, సుధాకర్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు సేవలు అభినందనీయం



**కూసుమంచి, అక్టోబర్29 (ప్రభాతవార్త) :**

ఉపాధ్యాయుడు పత్తి నాగేశ్వరరావు సేవలు అభినందనీయం అని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వై వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పీ నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వైవీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంచుటకు వారికి నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. నాగేశ్వర రావు గత పది సంవత్సరాలుగా పీఆర్‌టీయూ కూసుమంచి మండల అధ్యక్షునిగా పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎంతో కృషిచేశారన్నారు. అదే విధంగా వృత్తిపట్ల అంతే అంకితభావంతో పని చేశారని అభినందించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వీరస్వామి, మల్లేపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం కేవీ కృష్ణారావు, నాయకన్‌గూడెం కాంప్లెక్స్ హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు, మండల అసోసియేట్ అధ్యక్షుడు ఎం సతీష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జీవీ రమణ, కే రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు శోభన్‌బాబు, చంద్రశేఖర్ నాగేశ్వరరావు, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏఎస్సైనుంచి ఎస్సైగా బసవ కృష్ణప్రసాదరావు

**కూసుమంచి, అక్టోబర్29 (ప్రభాతవార్త) :**



కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బసవ కృష్ణప్రసాదరావు ఎస్సైగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా బసవ కృష్ణప్రసాదరావు మంగళవారం సీపీ సునీల్‌దత్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కృష్ణప్రసాదరావు 1984సంవత్సరంలో పోలీస్ డిపార్టుమెంట్‌లో కానిస్టేబుల్‌గా చేరారు. ఈ నలభై సంవత్సరాల సర్వీసులో అంచెలంచెలుగా ఎదిగి నేడు ఎస్సైగా ప్రమోషన్ పొందారు. 25సంవత్సరాలు కానిస్టేబుల్‌గా, 8సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్‌గా, 7సంవత్సరాలు ఏఎస్సైగా ఉమ్మడి ఖమ్మంజిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేశారు. 3సంవత్సరాలుగా కూసుమంచి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న క్రమంలో నేడు ఎస్సైగా ఉద్యోగోన్నతి పొంది వరంగల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సైగా బదిలీ అవుతున్న కృష్ణప్రసాదరావును సీఐ సంజీవ్, ఎస్సై నాగరాజు, స్టేషన్ సిబ్బంది, స్నేహితులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఆరు గ్యారెంటీలను సత్వరమే అమలు చేయాలి

**కూసుమంచి, అక్టోబర్29 (ప్రభాతవార్త) :**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీలను సత్వరమే అమలుచేయాలని సీపీఐ ఎంల్ న్యూడెమోక్రసీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించిన జనరల్‌బాడీ సమావేశం అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం జిల్లా నాయకుడు నలగాటి వీరేందర్ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐకి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రకమిటీ నాయకులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ రైతులు పండించిన అన్నిపంటలకు గిట్టుబాటు ధర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. అలాగే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తికి రూ.10వేలు, వరికి రూ.4వేలు, మక్కజొన్నలకు రూ.4వేలు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని కోరారు. అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లాకార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం కూసుమంచి కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి పోలూరి శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోతు ఉక్లా, జిల్లా నాయకులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి, కందగట్ల సురేందర్, మలుగూరి సుగుణ, వీరమల్ల ఉమ, చర్ప కృష్ణ, భూక్యా కిషన్, బానోత్ రాజేష్, గుగులోత్ రామచందర్, ఈశ్వరోజ్ బుచ్చిరాజు, వంగూరి, బొల్లం వెంకన్న, పాపయ్య, మల్లబోయిన సత్యనారాయణ, ఉసుగుల మంగమ్మ, ఇనుగుర్తి శ్రీదేవి, నలగాటి సోనియ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## రైతువేదికలో ఏఇవోల నిరసన ధర్నా



**నేలకొండపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:**

ఇటీవల సస్పెండ్ చేసి ఏఇవోలను వెంటనే విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి రైతువేదిక నందు మంగళవారం పలువురు ఏఇవోలు నేల పైన కూర్చుని నిరసనలను వ్యక్తం చేస్తూ కొంత సేపు ధర్నా ఆంధోళన చేసారు. రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ జరుగుతున్న సందర్భంలో విధులు నిర్వహిస్తూనే ఏఇవోలు తమ నిరసనలను వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఏఇవోలు శిరీష, శశిరేఖ, ఈశ్వరి, నిఖిల, అరవింద్, అవినాష్, భవాని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పోచారంలో పత్తిపంటను పరిశీలించిన ఏవో వాణి



**కూసుమంచి, అక్టోబర్29 (ప్రభాతవార్త) :**

పత్తిపంట పసుపు రంగుకు మారితే సాధారణ స్థాయికి తీసుకురావడానికి, పంట త్వరగా కోలుకోవాలంటే యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి తెలిపారు. మంగళవారం కూసుమంచి మండలం పోచారం గ్రామంలో పత్తిచేలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసుపురంగుకు చెట్లు మారితే అందుకు మూడు పందొమ్మిదులు, లేదా పదమూడు, సున్నా, నలభై ఐదు మందును 5నుంచి 10 గ్రాములు మొక్క వయసును బట్టి లీటరు నీటికి కలిపి వారంరోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని, పత్తిలో రసంపీల్చే పురుగులు పచ్చదోమ, పేనుబంక, పిండినల్లి గమనించడం జరిగిందని వీటి నావారణకు మోనోక్రోటోఫాస్ 1.6మి.లీ.లేదా ఫిప్రోనెల్ 2మి.లీ లేదా ఇమిడక్లో ప్రిడ్ 0.25మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా లేదా ఫ్లొనికామిడ్ 0.3గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా గులాబీ రంగు పురుగు ఉనికి గమనించడం జరిగిందని, ఈ పురుగు నివారణకు ప్రొఫెనోఫోస్ 2మి.లీ. లేదా క్వినాల్ ఫాస్ 2మి.లీ లేదా ఇమామమేక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోచారం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, రైతులు పాల్గొన్నారు.





# డిసెంబర్‌లోగా 13వేల కోట్ల రుణమాఫీ





**పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి**

**సన్న రకం వడ్లకు క్వింటాలకు 5వందల బోనస్**

**జిల్లా వ్యాప్తంగా 9కాటన్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాలు**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం బ్యూరో, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోళ్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి తిరుమలాయపాలెం మండలం గోల్‌తండలోని శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ ఇండస్ట్రీస్‌లో సిసిఐచే ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పత్తి రైతులకు ఎంతో నష్టం వాటిల్లిందన్నారు. జిల్లాలో సుమారు 2లక్షల ఎకరాల్లో పత్తి పండించగా 18 నుండి 20లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి అంచనా ఉండాలన్నారు. 9 కాటన్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ కొనుగోలు ఏర్పాటు చేసి, మద్దతు ధరకు రైతుల నుండి పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం 8 నుండి 12శాతం వరకు తేమ ఉన్న పత్తికి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, తేమ శాతం ఉన్న రైతు నుండి అర కిలో తరుగు రూపేణా కట్ చేసిన ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదోడి ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ఏ రైతుకు ఇబ్బంది కల్గవద్దని విప్లవాత్మక చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. కేవలం 25 రోజుల్లోనే 18వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసినట్లు, ఇంకనూ 13వేల కోట్ల రుణమాఫీ రాబోయే డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ చేస్తామని మంత్రి తెలిపారు. రైతులు పండించిన సన్నరకం వడ్లకు క్వింటాలుకు 5వందల బోనస్ అదనంగా చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ధాన్యంలో తేమశాతం నిబంధనల మేరకు వచ్చేలా ఒకట్రెండు రోజులు ఇంటివద్దనే ఆరబెట్టి తీసుకురావాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రం వద్ద రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్ ఉంటుందని, ఏ ఇబ్బంది, ఫిర్యాదు ఉన్న ఆ నెంబర్‌కి ఫోన్ చేయాలని, అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపడతారని మంత్రి అన్నారు. అంతకు ముందు మంత్రి తిరుమలాయపాలెం మండలం బీరోలు పెద్ద చెరువుకు రూ.3కోట్లతో చేపట్టనున్న చెరువు ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆధునీకరణ పనుల్లో భాగంగా చేపట్టనున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్క్‌ఆర్డర్ ప్రకారం పనుల నాణ్యతలో రాజీ లేకుండా అగ్రిమెంట్ తేదిలోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథబాబు, తిరుమలాయపాలెం మండల తహశీల్దార్ రామకృష్ణ, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోలకు ఎదురుదెబ్బ





**-సుక్మా జిల్లాలో 19 మంది నక్సలైట్లు అరెస్టు**

**-ముగ్గురి తలలపై రూ.3లక్షల రివార్డు**

**-వివరాలు వెల్లడించిన సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్‌చౌహాన్**

**చర్ల, ప్రభాతవార్త :**
ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా జాగర్‌గుండ పోలీసు స్టేషన్ పరిధిలో వేర్వేరు కేసుల్లో ఉన్న మొత్తం 19 మంది నక్సలైట్ నిందితులను అరెస్టు చేయడం పోలీసులు పెద్ద విజయం సాధించారని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్‌చౌహాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇద్దరు పౌరులను హత్య చేసిన ఐదుగురు నక్సలైట్లను బెజ్జీ పోలీసు స్టేషన్ పరిధిలో అరెస్టు చేయడం జరిగిందని, జాగర్గుండ పోలీసు స్టేషన్ పరిధిలో పేలుడు పదార్థాలతో మొత్తం 14 మంది నక్సలైట్ నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అరెస్టు అయిన నక్సలైట్లందరూ గత 8 నుంచి 10 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో యాక్టివ్‌గా ఉన్నారని తెలియజేశారు. వీరిని అరెస్టు చేయడంలో బెజ్జీ, జాగర్‌గుండ పోలీసు ఫోర్స్, డీఆర్‌జీ, 219,150 కార్ప్స్ సీఆర్‌పీఎఫ్, 201 కార్ప్స్ కోబ్రా ప్రత్యేక పాత్ర పోషించాయని వెల్లడించారు. పట్టుబడిన వారిలో వనజం పొజ్జ, పొడియం కోస, సోడి ఆయత, సోడి హద్మా, పొడియం పొజ్జా, బార్సే హద్మా (తలపై రూ.1లక్ష రివార్డు), బారే హింగా, హేమ్లా మంగాడు, బర్సే నగేష్ (తలపై రూ.1లక్ష రివార్డు), బార్సే జోగా, మడ్కం రాకేష్, హేమ్లా జీతు (తలపై రూ.1లక్ష రివార్డు), బార్సే మంగడు, బార్సే హింగా, మద్వి హద్మా, మడ్కం అయితు, మడ్కం హింగా, మద్వి నంద, బార్సే దేవలు ఉన్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి నల్లని సంచిలో ఉంచిన గన్‌పౌడర్ (300 గ్రాములు), టైగర్ బాంబ్, అగిపెట్టే, జెలటిన్ రాడ్ 3, రెడ్ కలర్ కోడెక్స్ వైర్ 2.50 మీటర్లు, పెన్సిల్ సెల్ 06, 4 మీటర్ల ఆకుపచ్చ పసుపు రంగు విద్యుత్ వైర్, 3 డిటోనేటర్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. విచారణలో భద్రతా దళాలకు హానీ కలిగించే ఉద్దేశ్యంతో సీనియర్ నక్సలైట్ల ఆదేశాల మేరకు ఉంచామని, అవకాశం లభించిన తరువాత వారు వచ్చి భద్రతా బలగాలు వెళ్లే, వచ్చే మార్గంలో ఐఈడీని అమర్చనున్నట్లు తేలిందని అన్నారు. దీంతో పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి జ్యుడిషియల్ రిమాండ్‌కు జైలుకు పంపినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డీజీపీ సుందర్‌రాజ్, డీఐజీలు కమ్లోచన్ కశ్యప్, సూరజ్‌పాల్‌వర్మ, డీఐజీ (పారా) ఆనంద్ సింగ్‌రాజ్‌పురోహిత్, సీఆర్‌పీఎఫ్ 219 కార్ప్స్ కమాండెంట్ పార్థసారధి ఘోషె, 201 కోబ్రా కార్ప్స్ కమాండర్ అమిత్‌చౌదరి, 150 కార్ప్స్ కమాండర్ రాకేష్‌చంద్రశుక్లా, జిల్లా ఏఎస్పీ అభిషేక్ వర్మలు మావోయిస్టులను అరెస్టు చేయడంలో కీలక భూమిక పోషించిన సిబ్బందిని అభినందించారు.



## ఘనంగా రామయ్య కల్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం ఘనంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఏసీబీకి చిక్కిన కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏవో సయ్యద్ ఖలీలుల్లా

**కొత్తగూడెం, ప్రభాతవార్త**



జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ 3 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ డిఎస్పి వై. రమేష్

ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏవోగా పనిచేస్తున్న సయ్యద్ ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సుధాకర్ 3 లక్షల రూపాయల లంచం తీసుకుంటుండగా డైరెక్ట్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. మెడికల్ కళాశాలలో పనిచేయడానికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులను ఒక అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ సప్లై చేసిన నేపథ్యంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులకు జీతాలు బిల్లు చేయడానికి ఎకౌంట్స్ ఆఫీసర్ సయ్యద్ ఖలీలుల్లా లంచం డిమాండ్ చేశారు. ఆరునెలలు పనిచేసిన ఉద్యోగస్తులకు కేవలం రెండున్నర నెలలు మాత్రమే జీతాలు చెల్లించారని, 23 మందిని క్వాలిఫైడ్ కాదని తిప్పి పంపడం జరిగిందన్నారు. దీంతో ఔట్‌సోర్సింగ్ సంస్థ వారు వచ్చి అందరికి జీతాలు బిల్లులు చేయమని సంప్రదించారు. రిటర్న్ చేసిన ఉద్యోగస్తులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడానికి, పే బిల్లులు చేయటానికి 15 లక్షలు రూపాయలు ఎకౌంట్స్ ఆఫీసర్ ఖలీలుల్లా, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ డిమాండ్ చేశారని, మొదటి దఫా 3 లక్షల రూపాయలు ఇవ్వాలని ఒప్పందం కుదరచుకున్నారని వివరించారు. లంచం ఇవ్వడం ఇష్టం లేక సంస్థ వారు ఏసీబీకి సమాచారం అందించిన నేపథ్యంలో ఔట్‌సోర్సింగ్ సంస్థ వారు, ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏవోకు మూడు లక్షల రూపాయలు లంచం ఇస్తుండగారెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం ఆశించినట్లయితే ఏసీబీకి సమాచారం అందించాలని ఏసీబీ డిఎస్పీ రమేష్ కోరారు.